# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 18-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:229 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## శ్రీవారి లడ్డూ ధరలు పెంచుతున్నారా

శ్రీవారి లడ్డూ ప్రసాదం ధరను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పెంచనుందంటూ కొన్ని రోజులుగా ప్రచారంలో ఉన్న వార్తలపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టత ఇచ్చారు. లడ్డూ ధరను పెంచే ఆలోచన తమకు ఏమాత్రం లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ మేరకు వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, అవాస్తవమని కొట్టిపారేశారు.



## రూ.6,000 కోవిడ్ టెస్టును
# రూ.12కే తెచ్చారు

### హ్యూవెల్ సంస్థపై కేటీఆర్ ప్రశంసలు

- సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ కొత్త కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభం
- ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కోవిడ్ సమయంలో టెస్ట్ ధరను భారీగా తగ్గించిన హ్యూవెల్‌ను అభినందించిన కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్17,(నిజం చెప్తుతాం)

సామాన్యుడికి ఉపయోగపడని సాంకేతికత, పరిశోధనల వల్ల ప్రయోజనం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో రూ.6,000 ఖర్చయ్యే ఆర్టీపీసీఆర్ టెస్టును కేవలం రూ.12కే అందుబాటులోకి తెచ్చిన హ్యూవెల్ సంస్థ కృషి అద్భుతమని ఆయన కొనియాడారు. తెలంగాణలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశంలో వినియోగించే వైద్య పరికరాల్లో దాదాపు 70 నుంచి 80 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

## బీసీ రిజ్వరేషన్ బిల్లును కేంద్రం
# అడ్డుకుంటోంది

### - బీజేపీ నైజం ఏంటో దేశప్రజలకు తెలిసింది

- సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ఇవాళ రూ. 400 కోట్లు చెల్లిస్తున్నాం
- సైంటిఫిక్ గా కుల గణన నిర్వహించాలి
- సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించాం
- అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా పాస్ చేయించాం
- బీసీ రిజర్వేషన్లపై కలిసేందుకు ప్రదాని నరేంద్ర మోదీ సమయం కూడా ఇవ్వడం లేదు
- ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్,అక్టోబర్17,(నిజం చెప్తుతాం)

సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ఇవాళ రూ. 400 కోట్లు చెల్లిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ సంస్థ సింగరేణి అన్నారు. తొలిసారిగా సైంటిఫిక్ గా కుల గణన నిర్వహించామని భట్టి విక్రమార్క తెలిపారు. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా పాస్ చేయించామని స్పష్టం చేశారు. 2018 లో బీఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు మించొద్దని చట్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసిందని సూచించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రప్రభుత్వం అడ్డుకుంటోందని భట్టి విక్రమార్క ఆరోపించారు. బీజేపీ నైజం ఏంటో దేశప్రజలకు తెలిసిందన్నారు. బీసీ రిజర్వేషన్లపై కలిసేందుకు ప్రదాని నరేంద్ర మోదీ సమయం కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేశామని గుర్తుచేశారు. బీజేపీ వల్లే బీసీలకు అన్యాయం జరుగుతోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడం వల్ల న్యాయస్థానాల్లో నిలిచిపోతుందన్నారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ ఎందుకు అడ్డుకుంటోంది? అని ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు.



## ఉపరాష్ట్రపతి ఇంటికి
# బాంబు బెదిరింపు

- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు
- చెన్నైలోని మైలాపూర్ ఇంటిని టార్గెట్ చేస్తూ ఈమెయిల్
- ఏడాది క్రితమే ఆ ఇంటిని ఖాళీ చేసిన ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ,అక్టోబర్17,(నిజం చెప్తుతాం)

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడం శుక్రవారం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన ఈమెయిల్ హెచ్చరికతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అయితే, క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం ఈ బెదిరింపు కేవలం ఉత్తిదేనని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.వివరాల్లోకి వెళితే... చెన్నైలోని ఎస్టేట్ పోలీస్ స్టేషన్‌కు ఈ రోజు ఒక ఈమెయిల్ వచ్చింది.

## మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలు చేశారు

- ప్రధాని మోదీపై ఎక్స్‌లో వైఎస్ షర్మిల విమర్శలు
- కర్నూలులో మోదీ దీపావళి టపాసు తుస్సుమందన్న షర్మిల
- ఏపీకి వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషమంటూ ఎద్దేవా

అమరావతి,అక్టోబర్17,(నిజం చెప్తుతాం)



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని పర్యటన ఒక "తుస్సుమన్న దీపావళి టపాసు"లాంటిదని ఆమె ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషం కట్టారని, శ్రీశైలం మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలకు తెరలేపారని ఎక్స్ వేదికగా ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను మరోసారి ఘరానా మోసం చేశారంటూ మండిపడ్డారు.

## క్రికెట్‌లో సరికొత్త ఫార్మాట్..

న్యూఢిల్లీ,అక్టోబర్17,(నిజం చెప్తుతాం)




క్రికెట్ ప్రపంచంలోకి మరో సరికొత్త ఫార్మాట్ అడుగుపెట్టింది. టెస్ట్, వన్డే, టీ20ల సరసన ఇప్పుడు 'టెస్ట్ ట్వంటీ' చేరనుంది. టెస్టు మ్యాచ్‌ల వ్యూహం, టీ20ల వేగాన్ని కలగలిపి రూపొందించిన ఈ నూతన ఫార్మాట్‌ను ముంబైలో క్రికెట్ దిగ్గజాలు మాథ్యూ హేడెన్, హర్భజన్ సింగ్, ఏబీ డివిలియర్స్‌తో పాటు వెస్టిండీస్ లెజెండ్ సర్ క్లైవ్ లాయిడ్ అధికారికంగా ఆవిష్కరించారు. యువతరాన్ని ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఈ ఛాంపియన్‌షిప్‌ను తీసుకొస్తున్నారు.



## అసోంలో ఆర్మీ క్యాంప్‌పై
# ఉగ్రదాడి

- గ్రనేడ్ దాడిలో ముగ్గురు సైనికులకు గాయాలు
- ఉల్ఫా-ఐ పనేనని బలమైన అనుమానాలు
- ప్రతీకార చర్యల్లో భాగంగానే దాడులని భావిస్తున్న అధికారులు

ఈశాన్య రాష్ట్రం అసోంలో ఉద్రిక్తత నెలకొంది. భారత సైనిక స్థావరం లక్ష్యంగా ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. 24 గంటల వ్యవధిలోనే ఇది రెండో దాడి కావడం ఆందోళన కలిగిస్తోంది. టిన్‌సుకియా జిల్లాలోని కకోపథార్ పట్టణంలో ఉన్న 19 గ్రెనేడియర్స్ యూనిట్‌కు చెందిన ఆర్మీ క్యాంప్‌పై శుక్రవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగింది.



## బీహార్ ఎన్డీయేలో విభేదాలు లేవు

### -నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ఎన్నికల బరిలోకి దిగుతామని స్పష్టీకరణ

### - ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికల తర్వాతే నిర్ణయిస్తామని వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్17,(నిజం చెప్తుతాం)

బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న తరుణంలో, ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే కూటమి పోటీ చేస్తుందని స్పష్టం చేసిన ఆయన, ఎన్నికల తర్వాతే ముఖ్యమంత్రి ఎవరనేది నిర్ణయిస్తామని చెప్పి రాజకీయంగా ఆసక్తిని రేకెత్తించారు. బీహార్‌లోని అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకాలపై విభేదాలు తలెత్తాయని, పార్టీల మధ్య మనస్పర్థలు వచ్చాయని మీడియాలో వస్తున్న వార్తలపై అమిత్ షా స్పందించారు.

## భారతదేశ పురోగతికి
# నదులే రహదారులు

- జలమార్గాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి సోనోవాల్ వ్యాసం షేర్ చేసిన ప్రధాని మోదీ
- 2014లో 5గా ఉన్న జాతీయ జలమార్గాలు ఇప్పుడు 111కి పెంపు
- పదేళ్లలో 18 నుంచి 145 మిలియన్ టన్నులకు చేరిన సరకు రవాణా



న్యూఢిల్లీ,అక్టోబర్17,(నిజం చెప్తుతాం)

భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు."వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు.



ధన త్రయోదశికి ముందు భారీగా పెరిగిన
# పసిడి ధరలు


- ఒక్కరోజే తులంపై రూ.3000 పైగా పెరుగుదల
- 24 క్యారెట్ల ధర రూ.1,32,770 వద్ద స్థిరీకరణ

హైదరాబాద్,అక్టోబర్17,(నిజం చెప్తుతాం)

పండుగ సీజన్‌లో బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఊహించని షాక్ తగిలింది. ముఖ్యంగా ధన త్రయోదశి సమీపిస్తున్న వేళ పసిడి ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. శుక్రవారం ఒక్కరోజే తులం బంగారంపై రూ.3000 పైగా పెరిగి వినియోగదారులను ఆందోళనకు గురిచేసింది. అయితే, వెండి ధర తగ్గడం కాస్త ఊరటనిచ్చే అంశం.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బొందిడి గ్రామ అధ్యక్షుడు రాథోడ్ రమేష్

### - రానున్న జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసి కట్టుగా పనిచేయాలి - ఆడే గజేందర్



నేరడిగొండ అక్టోబర్ 17(నిజం న్యూస్, ప్రతినిధి ): నేడు నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాథోడ్ రమేష్ ఆయన అనుచరులతో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు చూసి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నాయకత్వం, మంచితనంతో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు, ఆకర్షితులమైన తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు చేరిన వారిలో రాథోడ్ అన్వేష్, రాథోడ్ కుమార్, సిద్దు, రాథోడ్ లచ్చిరాం, రుహిదాస్ తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బొందిడి గ్రామ మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్, నాయకులు రాథోడ్ సుభాష్, మధుకర్, ధనరాజ్,శ్యామ్ రావు, ఆడే భీమ్ రావు , రవీందర్, గోవింద్ రావు నాయక్, రాం లక్ష్మణ్, జాదవ్ కబీర్ దాస్, సంతోష్ జాదవ్, రాథోడ్ శంకర్,రాథోడ్ సురేష్, గోవింద్ రావుశ్యామ్ రావు, ఆడే భీమ్ రావు , రవీందర్, గోవింద్ రావు నాయక్, రాం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.బొందిడి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాథోడ్

రమేష్ ఆయన అనుచరులతో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు చూసి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నాయకత్వం, మంచితనంతో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు, ఆకర్షితులమైన తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు చేరిన వారిలో రాథోడ్ అన్వేష్, రాథోడ్ కుమార్, సిద్దు, రాథోడ్ లచ్చిరాం, రుహిదాస్ తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బొందిడి గ్రామ మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్, నాయకులు రాథోడ్ సుభాష్, మధుకర్, ధనరాజ్,శ్యామ్ రావు, ఆడే భీమ్ రావు , రవీందర్, గోవింద్ రావు నాయక్, రాం లక్ష్మణ్, జాదవ్ కబీర్ దాస్, సంతోష్ జాదవ్, రాథోడ్ శంకర్,రాథోడ్ సురేష్, గోవింద్ రావుశ్యామ్ రావు, ఆడే భీమ్ రావు , రవీందర్, గోవింద్ రావు నాయక్, రాం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం చేయండి బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి



ంనేరడిగొండ అక్టోబర్ 17(నిజం న్యూస్, ప్రతినిధి )స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% చట్టబద్ధ ప్రాతినిధ్యం కోసం బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రేపటి బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు సాధన కోసం కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని, హైకోర్టులో కేసు గెలిచి తీరుతామని దీమా వ్యక్తం చేశారు.కావున రేపటి బందులో బోథ్, సోనాల, నేరడిగొండ, బజార్హత్నూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్మిక ,కర్షక, విద్యార్థి,మేధావులు, వర్తక, వ్యాపార ,వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు కళాశాలలు, హోటల్లో యాజమాన్యాలు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని తెలిపారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



అక్టోబర్ 17 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ పేదింటి అడబిడ్డల కు కుటుంబాలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కుంటాల మండల కేంద్రంలో ని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఈ పథకాల ద్వారా అనేక కుటుంబాలు ఆర్థికంగా ఉపశమనం పొందుతున్నాయి," అని పేర్కొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో తహాశీల్దార్, ఎంపీడీవో, జెడ్పిటిసిలు ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, రెవెన్యూ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 18న తెలంగాణ బంద్ బిసి జేఏసీ పిలుపు

అక్టోబర్ 17 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌పై కాంగ్రెస్ పార్టీ తన కట్టుబాటును మరోసారి వెల్లడించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు జారీ చేసిన స్టే ఆదేశాలకు నిరసనగా ఈ నెల 18న బీసీ జేఏసీ పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మరియు మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్ ఆదేశాల మేరకుభైంసా టౌన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పదవిదారులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళ, రైతు, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ విభాగాల అధ్యక్షులు బీసీ సంఘ సభ్యులు బిసి నాయకులు ఎస్సీ ఎస్టీ నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

### - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిట్టి రవి మాదిగ

ఇచ్చోడ. అక్టోబర్ 17,(నిజం చెపుతాం) : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కు శుక్రవారం వినతి పత్రంఅందజేశారు.మొన్న జరిగిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడిని ఖండిస్తూ దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి నమోదు చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిట్టిరవి మాట్లాడుతూ దాడి వెనకాల ఉన్న శక్తులను గుర్తించి వారినీ కూడా శిక్ష పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని సప్రీంకోర్టులోప్రజాస్వామ్యవాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేయించాలని,అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నమనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిరిసిల్ల భూమయ్య , మచ్చ పోశెట్టి ,ఆరెపల్లి రవి,ముదుగు శ్రీనివాస్ మాదిగఅన్నెల లక్ష్మణ్ చిట్టి ప్రశాంత్,కల్లెపల్లి నందు,మరాఠీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి సమస్యలపై మహాగాం ప్రజల వినతి

### -కాంగ్రెస్ నేత బోస్లే నారాయణరావు పాటిల్ కు వినతి



అక్టోబర్ 17 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాగం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామంలో ఎదురవుతున్న కొన్ని సమస్యలను వివరించారు. గ్రామస్థుల వినతులను నాయకుడు శ్రద్ధగా విని, గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, దర్శన్ నారాయణ్, గడ్డం రాజశేఖర్, ఈరేష్ కార్బరి, కరిగిరి శంకర్, జంగిటి చిన్నాన్న, చిట్టెప్ సాయినాథ్, ధనగారి శంకర్, తొడ సర్పంచ్, మంగి విట్టల్, కుంటాల ప్రకాష్, చంపత్ పాటిల్, కిషోర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దండారి ఉత్సవాల్లో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



నేరడిగొండ అక్టోబర్ 17 నిజం న్యూస్, ప్రతినిధి ): ఈరోజు నేరడిగొండ మండలంలోని రెంగన్వాడీ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుస్సాడీ నృత్యాలతో ఆదివాసులు ఆడే గజేందర్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం పూల మాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసులతో కలిసి ముచ్చటించారు. సమస్యలు ఏం ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. మన సంప్రదాయాలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పటేళ్లు,దేవరీ,మహాజన్ నాయకులు ఆడే జనార్ధన్, రాథోడ్ సుభాష్ ,రాథోడ్ మదుకర్ ,ఆడే వినాయక్, శ్యామ్ రావు ,కబీర్దాస్, జె.సురేష్ ,ఆడే గణేష్ ,సంతోష్,శంకర్, ఆడే రవీందర్, బీంరావు,రాజ్ కుమార్ రాహుల్ ,ఆర్.సురేష్,నాయకులు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి జూడో, మల్లయుద్ధ (యు-14, యు- 17) జట్ల ఎంపికలు



అక్టోబర్ 17 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జూడో మరియు మల్లయుద్ధ బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 19 అక్టోబర్ 2025 (ఆదివారం) న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న, పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఎ. రవీందర్ గౌడ్ తెలిపారు.

జూడో ఎంపికలు ఫ్లేర్ హై స్కూల్, సిర్గాపూర్ లో, మల్లయుద్ధ ఎంపికలు ఖేలో ఇండియా కేంద్రం, భైంసా లో జరుగుతాయి.

(యు%-%14, యు%-%17) వయోపరిమితి గల బాల, బాలికలకు ఈ పోటీలు జరగనున్నాయి. క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరుకావాలి.

పోటీలో పాల్గొనేవారు తమ పాఠశాల నుండి కింది పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలి:1. విద్యార్థి బోనాఫైడ్ ధ్రువపత్రం2. జనన ధ్రువపత్రం3. గత విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రగతి పత్రం4. ఆధార్ కార్డు ప్రతులు

వయో పరిమితి వివరాలు: యు%-%14 సంవత్సరాల బాల, బాలికలకు:నిర్ణయించిన తేది %- 01.01.2012

%యు%-%17 సంవత్సరాల బాల, బాలికలకు: నిర్ణయించిన తేది01.01.2009

జూడో పోటీ నిర్వాహకులు:

కన్వీనర్: సాయికిరణ్, ప్రధానోపాధ్యాయుల%- 89778 64752

%సహ-కన్వీనర్: వై. వెంకటరమణ రావు,శారీరక విద్యా ఉపాధ్యాయులు, జెడ్‌పీ హై స్కూల్ వాద్యాల్ %- 79891 55616

%నిర్వాహకులు: వై. సాయికిరణ్, శారీరక విద్య ఉపాధ్యాయులు %- 85558 36057

%మల్లయుద్ధ పోటీ నిర్వాహకులు:

కన్వీనర్: ఎస్. భూచిరామరావు, శారీరక విద్యా ఉపాధ్యాయులు, ప్రభుత్వ హై స్కూల్, ఖానాపూర్ %- 99894 50210

%నిర్వాహకులు: ఈ. వంశీధర్, శారీరక విద్యా ఉపాధ్యాయులు %- 98499 18616

%ప్రవీణ్, శారీరక విద్యా ఉపాధ్యాయులు 83400 37876పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి తెలిపారు దీపావళి పండుగ అనంతరం ఎస్.ఏ%-%1 పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఆదివారం రోజున ఈ ఎంపికలు నిర్వహించబడతాయి. ఇదే నెలలో మండల స్థాయి క్రీడా సమ్మేళనం (జోనల్ మీట్) కూడా జరగనుంది.

# లోకేశ్వరంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



లోకేశ్వరం అక్టోబర్ 17( నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీపావళి పండుగ కానుకగా మండల వాసులకు చిరకాల స్వప్నం అయినా అర్లీ బిడ్జ్ తో పాటు అర్లి ఎక్స్ రోడ్ నుండి లోకేశ్వరం వరకు రోడ్డు మంజూరు అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ భోజన్న, ఎంపీడీవో సోల్ మాన్ రాజ్,డీటీ రవీందర్, మాజీ ఎంపీపీ లు, మాజీ ఎంపీటీసిలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు మండల నాయకులు , కార్యకర్తలు , రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

# న్యూ షాప్‌ను ప్రారంభించిన సాయిబాబా.



శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ మెట్రో స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "న్యూ షాప్ " కెఫే ను ముఖ్య అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రారంభించారు. మంచి సర్వీస్ అందించి కస్టమర్ల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు సాయిబాబా ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో నిర్వాహకులు గౌతమ్, ఫణి, భవాని ప్రసాద్ రెడ్డి మారియు నాయకులు భాస్కర్,,రమేష్ గౌడ్, మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేట్ డివిజన్‌లో విద్యుత్ దీపాల సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం



అంబర్‌పేట్, అక్టోబర్ 17: (నిజం చెపుతాం ) అంబర్‌పేట్ డివిజన్‌లో నెలకొన్న విద్యుత్ దీపాల సమస్యల పరిష్కార నిమిత్తం, కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంసీహెచ్ కాలనీ కార్యాలయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్‌లో అనేక ప్రాంతాల్లో వీధిదీపాలు పనిచేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. పలు ప్రాంతాల్లో నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# బంద్ ఫర్ జస్టిస్ బీసీ బంద్‌కు మద్దతుగా న్యాయవాదులు



గండిపేట్, అక్టోబర్ 17 (నిజం చెపుతాం): తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విషయంలో జరుగుతున్న పరిణామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని న్యాయవాదుల సంఘం నాయకుడు జక్కుల వంశీకృష్ణ అన్నారు. ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు పలికారు. ఈ కారిక్రమానికి లో రాము స్పోర్ట్స్ సెక్రటరీ, హై కోర్ట్ అఫ్ తెలంగాణ కోశాధికారులు కాలేరు నరేష్, అంజలి, ప్రకాష్, ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్ నాగుల శ్రీనివాస్ యాదవ్, బీజేపీ లీగల్ సెల్ జనార్దన్ గౌడ్ న్యాయవాదులు పాలుగోన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు

### సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు పిలుపు

మఠంపల్లి మండలం అక్టోబర్ 17 నిజం చెబపుతాం న్యూస్ రూరల్ మఠంపల్లి మండలం సిపిఐ కార్యదర్శి అమరవరపు పున్నయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ పూర్తి మద్దతిస్తుందని తెలిపారు బీసీ బిల్లు షెడ్యూల్ తొమ్మిదో చేర్చడంలో బిజెపితో కీలక పాత్ర బంధ పిలుపు ఇవ్వడంతోనే బిజెపి బాధ్యత తీరిపోలేదు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ చేసిన బిల్లుకు హైకోర్టులో స్టే ఇవ్వడాన్ని మరియు శాసనసభ ఆమోదించిన బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహానికి నిరసనగా ఈనెల 18న జరుగునున్న తెలంగాణ బందుకు సిపిఐ పార్టీ తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు తెలిపారు గత ఏడున్నర శతాబ్దాలుగా బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారే తప్ప రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కులను బూర్జవ పార్టీల హరించి వేస్తున్నాయా ని ముఖ్యంగా సమాజానికి అందులోనూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలను న్యాయస్థానం కూడా పట్టించుకోవడంలేదని కనీసం సుప్రీంకోర్టు అయిన బీసీలు అనుకూలంగా తీర్పు ఇస్తుందని ఆశపడ్డామని కానీ 92 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 50% ఏమిటి కేవలం 8 శాతం ఉన్న అగ్రకుల వారికు 50 శాతం ఏమిటి అని ప్రశ్నించినారు న్యాయం చేయకుండా కోర్టు తీర్పు ఇవ్వడం కూడా దురదృష్టకర సంఘటనగా భావిస్తున్నామని అన్నారు ఈనెల 18న జరిగే తెలంగాణ బంద్ కు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి సంతోష్కరమైనప్పటికీ మరి అందరు బందులో పాల్గొంటే బీసీ బిల్లుకు అడ్డుపడుతుంది ఎవరని ప్రశ్నించారు బీసీలు చేసిన ఉద్యమానికి దిమ్మతిరిగి ప్రతి ఒక్కరు దిగువస్తారని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా అడ్డుపడుతున్న పార్టీకి దేశవ్యాప్తంగా బీసీలు తగిన రీతులు బుద్ధి చెబుతారని కాకపోతే సమయం కోసం ఎదురుచూస్తున్నామన్నారు ఆయన వెంట మఠంపల్లి మండలం సిపిఐ కార్యదర్శి అమరవరపు పున్నయ్య ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ సైదులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### - డిఎం శ్రీనివాస్



కోదాడ, అక్టోబర్ 17( నిజం చెపుతాం) సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో 108 సిబ్బంది ఆధ్వర్యంలో గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సీపీఆర్) సందర్భంగా ఆర్టీసీ డిపోలో 108 సిబ్బంది 108 పిఎం సలీం, సూపర్వైజర్ శివరాం ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తున్నారని ఎవరైనా గుండె సమస్య తో మరణించినట్లయితే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సీపీఆర్) ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు. ఎక్కువగా ఆహార అలవాట్లు, వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం వలన గుండె పోటు వస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ,108 ఈఎంటి నాగేశ్వరరావు, పైలట్ రాంబాబు, ఏ డి సి వెంకటయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలని నివారణకు చర్యలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (నిజం చెపుతాం):- మోడల్ జిల్లాగా ఏర్పాటుకు కృషి : పోలీస్ కమిషనర్.పి.సాయి చైతన్య,ఐ.పి.యస్., వెల్లడి.తెలంగాణ రాష్ట్రంలో ఐరాడ్,ఈడార్ ప్రాజెక్టుని నిజామాబాద్ జిల్లాలో జులై 2021 నుండి రోడ్డు ప్రమాదాల నివారణకు,వాటిలో తీసుకోవలసిన జాగ్రత్తల కొరకు డేటా అనాలసిస్ కొరకు మొట్టమొదటిసారిగా భారతీయ ప్రభుత్వం అమలు చేసింది.ఈ ప్రాజెక్టులో వివిధ డిపార్టుమెంటుల సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహణ శిక్షణ,సామూహిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ ప్రాజెక్టులో పోలీస్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ శాఖ,ఆరోగ్య శాఖ మరియు రహదారుల శాఖల సమస్వయంతో పనిచేస్తాయి.ఈ ప్రాజెక్టులో నిజామాబాద్ జిల్లాతో పాటు ఇతర జిల్లాలు అన్నీ కూడా మొదలు పెట్టినప్పటికీ నిజామాబాద్ జిల్లా ప్రగతిపథంలో దూసుకెళ్తుంది.నిజామాబాద్ జిల్లా తెలంగాణలో ప్రపాత్తమంగా మార్చ్ 23 నాటికి ప్రతీ విభాగాన్ని ఈ ప్రాజెక్టుకి అనుసంధానం చేసింది.దీని వలన ప్రప్రథమంగా ఐరాడ్,ఈడార్ అప్లికేషన్ ఉపయోగించి,బ్లాక్ స్పాట్స్ అనగా అత్యధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలు.నిజామాబాద్ జిల్లాలో బీటా వెర్షన్ ఉపయోగించే అతికొద్ది జిల్లాలలో ఒకటి అందువలన మనం తెలంగాణలో ఇతర జిల్లాలతో పోల్చినప్పుడు అందరికంటే ముందు ప్రగతిపథంలో దూసుకువెళ్తున్నాం.ఈ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలోనే మొదటిసారిగా 50 కంటే ఎక్కువ ప్రమాదస్థలాలను జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ కమిషనర్ కలిసి సందర్శించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్ప డం జరిగినది.దాదాపు 200 కన్న ఎక్కువ రోడ్డు ప్రమాద అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు,కాలేజీలు సామూహిక ప్రదేశాలలో వివిధ శాఖల సమన్వయంతో 2021 నుండి ఇప్పటివరకు నిర్వహించడం జరిగినది. అవగాహన కార్యక్రమాలే కాకుండా వినూత్న రీతుల్లో ముందు కెళుతూ ఆర్మూర్ జక్రాన్ పల్లి,ఎడపల్లి నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిల్లో ప్రమాదాల నివారణకు డమ్మీ రోడ్డు ప్రమాద ప్రదర్శన ని నిర్వహించడం జరిగినది. ( ఏర్పాటు చేయడం జరిగినది) దీని వలన ఆ ప్రదేశంలో ప్రమాదాలు గననీయంగా తగ్గినాయి. నిజామాబాద్ జిల్లాని మోడల్ జిల్లాగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో పోలీసు ట్రాన్స్పోర్టు విభాగాల అధికారులకు శిక్షణ కార్యక్రమాలను ఇవ్వడం జరిగినది.మన



కార్యక్రమాలని ఎన్.ఐ.సి వెబ్సైట్ 2023లో ఇట్టి విషయాన్ని ప్రచురించినారు.ఇందులో ఐరాడ్,ఈడార్ ప్రాజెక్టు గురించి ప్రచురించడం జరిగినది.ఈ కార్యక్రమం ముందుకు వెళ్లడానికి వివిధ విభాగాల సహకారంతో పాటు డి.సి.ఆర్.బి(డి.సి.ఆర్. బి) సహకారం గణనీయంగా కలదు.ఇట్టి వివిధ విభాగాల సహకారంతో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఏడు శాతం మరణాలు తగ్గినాయి.ఇది డిసెంబర్ చివరివారం వరకు 20 శాతం తగ్గేలా ప్రణాళికలు రూపొందించ బడుతున్నాయి.భవిష్యత్తులో ప్రమాదాల నివారణతో పాటు ప్రమాదంలో బాధితులకి మరియు వారికి అందించే సమయంలో కూడా ముందుంటూ యువతకు,విద్యార్థులకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిజామాబాద్ జిల్లాను"మోడల్ జిల్లాగా"సాగించేలా ప్రణాళికలు రూపొందించ బడుతున్నాయి అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్.పి.సాయి చైతన్య,ఐ.పి.యస్. తెలియజేశారు.

# భీమన్న గుట్టపై ముదిరాజ్ల పోరాటం

### - అన్యాక్రాంతం కాకుండా చూడాలని అదనపు కలెక్టర్‌కు వినతి



అక్టోబర్ 17 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ):భీమన్న గుట్ట ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ముదిరాజ్లకు కేటాయించిన స్థలాన్ని వారికే అప్పగించి న్యాయం చేయాలని కోరుతూ ముదిరాజ్ కులస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.ఎన్నో ఏళ్లుగా పండ్ల చెట్ల పెంపకం ద్వారా ముదిరాజ్ కులస్తులకు జీవనోపాధి కల్పిస్తున్న భీమన్న గుట్ట ప్రాంతం నేడు ఆక్రమణలకు గురవుతుందని ముదిరాజ్ కుల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు కోరారు.లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ముదిరాజ్ కులస్తులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - జి. సాయిబాబా

కోదాడ, అక్టోబర్ 17( నిజం చెపుతాం) ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడే ఏకైక యూనియన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అని తెలంగాణ రాష్ట్ర రథసారథి రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా అన్నారు, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం పట్టణంలో యూనియన్ నాయకులు నాదెళ్ళ బాలకృష్ణ నివాస గృహములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ముందుండి అనేక ఉద్యమాలు నిర్వహించి పరిష్కరించేందుకు విజయం సాధించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే వేణు, జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, నాదేళ్ల బాలకృష్ణ, యాదగిరి నాయుడు, జి నర్సింహారెడ్డి, వీరేపల్లి మధుసూదన్ రావు, కే వెంకటేశ్వర్లు, ఎన్ వెంకటయ్య, వీ సోమయ్య, సిహెచ్ రవిబాబు, కే శిరీష, వెంకటనారాయణ, ఎన్ దయాకర్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# సెల్ ఫోన్ దొంగ అరెస్ట్

జడ్చర్ల అక్టోబర్ 17, (నిజం చెపుతాం) జడ్చర్ల కొత్త బస్టాండ్‌లో శుక్రవారం ఉదయం జరిగిన సెల్ ఫోన్ దొంగతన ఘటన కలకలం రేపింది. గద్వాల్ నుంచి జడ్చర్లకు చేరుకున్న ఒక ప్యాసింజర్, అక్కడి నుంచి కల్వకుర్తికి వెళ్లేందుకు బస్సులో ఎక్కుతుండగా అతని సెల్ ఫోన్ అపహరణకు గురయ్యింది. దీనిపై అప్రమత్తమైన ఆర్టీసీ సెక్యూరిటీ గార్డ్




లింగంపేట నరసింహులు చాకచక్యంగా స్పందించి, అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతనిని జడ్చర్ల పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బస్టాండ్‌లలో ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులపై జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# విద్యా సంస్థల నిర్వాహకులు, అన్ని ధ్రువీకరణ పత్రాలు పొంది ఉండాలి..

### - అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు)

రామగుండం అక్టోబర్ 17, (నిజం న్యూస్)రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పాట శాలలు,కళాశాలలు విద్యా సంస్థ నడపడానికి కావలసిన నిరభ్యంతర దృవీకరణ పత్రం(ఎన్ ఓ సి)తో పాటు,పారిశుద్ధ్య దృవీకరణ పత్రం (శానిటేషన్ సర్టిఫికేట్ ) తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుతున్నాము.ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంకా దృవీకరణ పత్రాలు పొందని విద్యా సంస్థల నిర్వాహకులు నిర్ణీత ధరఖాస్తు ఫారం పూరించి,అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి ఒక్కొక్క దృవీకరణ పత్రానికి రూ.2000 రుసుం చొప్పున చెల్లించి,నగర పాలక సంస్థ కార్యాలయంలో.. సమర్పించి నట్లయితే..క్షేత్ర స్థాయిలో పరిశీలించి,జారీ చేయడంజరుగుతుంది.నగర పాలక సంస్థ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు చెల్లుబాటులో ఉన్న ఎన్ ఓ సి,శానిటేషన్ సర్టిఫికేట్ లేనట్లయితే జరిమానా విధించడంతో పాటు, సదరు విద్యా సంస్థపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడంజరుగుతుంది.కావున విద్యా సంస్థల నిర్వాహకులు సకాలంలో..దృవీకరణ పత్రాలు పొంది సహకరించాలని కోరుతున్నాము.అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)%ఁ% కమిషనర్(ఎఫ్ ఎ సి)రామగుండం నగర పాలక సంస్థ.

# ఏఓకి వినతి పత్రం ఇచ్చిన బిజెపి కిసాన్ మోర్చా

జడ్చర్ల అక్టోబర్ 17, (నిజం చెపుతాం) వానాకాలం సీజన్ వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనగోలు చేయాలని విన్నపము.భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తెలంగాణ శాక చేయు మనవి ఏమనగా వానా కాలం సీజన్లో వరి ధాన్యం ధిగుబడి వస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా కొనగోలు కేంద్రాలు యేర్పా టు చేసి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోల్లు వేగవంతం చేయాలని కోరుచున్నాము. రాష్ట్రంలో సుమారు 80 లక్షల మెట్రిక్ తన్నుల కంటే ఎక్కువగా వరి ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం వున్నందున కొనగోలు కేంద్రాలను యేర్పాటు చేయాలని కోరుచున్నాము. అకాల వర్షాలవల్ల కొనగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడిసి ముద్దవు తున్నవి. కొన్ని చోట్ల ధాన్యం వర్షం నీటిలో కొట్టుక పోవడం వల్ల రైతులు ధిక్కుతోచని పరిస్థితిలో వున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8342 కేంద్రాలను వెంటనే ప్రారంబించి కొనగోలు వేగవంతం చేయాలని అన్ని రకాల యంత్రాలు అంధుబాటులో వుందాలని కోరుచున్నాము.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరిపడా ఏర్పాట్లు చేసి వెంటనే కొనగోలు పాఠంచించాలి.సరిపడా హమాలీలు వుండే ఏయర్పాట్లు చేయాలి. డ్రయర్లు ప్రతి సంటర్లో సరిపడా వుండాలి. కొత్త బస్తాలను ప్రతి సంటర్లో సరిపడా వుండాలి.కావునా వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 8342 కేంద్రాలలో కొంటామని ప్రభుత్వము అంచనాలు వేయగా,అధనంగా అవసరమైన చోట్లకేంద్రాలను ఏర్పాటు చేసి ధిగుబడి అయిన మొత్తం 148.3 లక్షల మెట్రిక్ తన్నుల కనీసం మద్దతుధర 2,389 రూపాయలు క్వింటాలుకు చెల్లించి ఎలాంటి తరువు తీయకుండా రైతుల దగ్గర నుండి కొనగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నది.ఇప్పటి వరకు కేవలం నామమాత్రంగా 1200 కేంద్రాలను ప్రారంబించారు.వెంటనే యుద్ధ ప్రాతి పధికన అన్ని కేంద్రాలలో కొనగోలు ప్రారంబించి కొనగోలు చేయాలని భారతీయ జనతా పార్తి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరు తున్నది.



# 108 ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



జయశంకర్ భూపాలపల్లి, కాటారం(నిజం చెపుతాం) అక్టోబర్ 17: భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని టి డబ్ల్యూ ఆర్ ఎస్ మరియు జూనియర్ కళాశాలలో 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిపిఆర్ ప్రాముఖ్యత గురించి కాటారం అంబులెన్స్ ఈఎంటి సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొని చేసి చూపించారు. ఈ సందర్భంగా ఈఎంటి సత్యనారాయణ మాట్లాడుతూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండడం ద్వారా అనేకమంది అనేకమంది ప్రాణాలను కాపాడలుగుతారు. సిపిఆర్ అవసరమయ్యే సందర్భాలు దాన్ని పాటించాల్సిన విధానం చెక్, కాల్, కంప్రెస్ అనే మూడు ముఖ్యమైన దశలను విద్యార్థులకు వివరించారు. అకస్మికంగా ఎవరి శ్వాస అయినా ఆగినప్పుడు లేదా హృదయ స్పందన లేకపోతే అప్పుడు ఎలా స్పందించాలో చక్కగా వివరించారు. రియల్ టైం ప్రాక్టీస్ కోసం డెమో ప్రదర్శించడం విద్యార్థుల్లో గొప్ప ఆసక్తిని రేకెత్తించింది. అనంతరం విద్యార్థులు తమ సందేహాలను అడిగి ప్రాథమిక ప్రథమ చికిత్స పై మంచి అవగాహన పొందారు. చాలా మంది విద్యార్థులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మాకు అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో నేర్పుతాయన్నారు. ఒక ప్రాణాన్ని కాపాడగలడం గలగడం మన చేతుల్లో ఉందని ఈరోజు తెలిసిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి సత్యనారాయణ, పైలట్ శంకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్ కు గిరిజన సేవా సంఘం మద్దతు..





**- గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ఏం చంద్రు నాయక్..**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా బీసీ డిక్లరేషన్ 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బంద్ కు మద్దతు ఇవ్వాలని గిరిజన సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎం చంద్రు నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా బంజారా భవన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చంద్రు నాయక్ మాట్లాడుతూ 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్లాలని బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నామని జిల్లా అధ్యక్షులు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ధర్మానాయక్, జాత్రు నాయక్, నారాయణ నాయక్, కృష్ణా నాయక్, రాజు నాయక్, కస్నా నాయక్, టిక్య నాయక్, భీముడు, రూప్ల,గిరిజన సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రతీ విద్యార్థిని సమాజంలో జరుగుతున్న విషయాలపట్ల అవగాహన కలిగిఉండాలి

**- సైబర్ అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి).**



మహబూబాబాద్, అక్టోబర్, 17,క్రైమ్ రిపోర్టర్ (నిజం న్యూస్) పట్టణంలోని బాలికల తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో(టిజిటి డబ్ల్యు యూ ర్ జె సి-బాలికలు )ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలు మంచి ఆత్మవిశ్వాసం కలిగి ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి రావాలని, చదువునేర్పిన గురువులకు, తల్లి తండ్రులకు మంచిపేరు తేవాలని ఆ తర్వాతనే వివాహం గురించి ఆలోచన చెయ్యాలని సూచించారు, మరియు సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కువగా విద్యార్దులు, గృహిణులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు ఎక్కువగా ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియపరచినారు, ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాలపట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్దులపై ఉందని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యంతో పాటు సుమారు 350 మంది విద్యార్థినిలు మరియు టౌన్ ఏసై టి. అశోక్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలమూరులో తాగునీటికి తండ్లట

మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 16 (నిజం చెపుతాం)రామన్ పాడ్ పైపు లైన్ రామ్ రెడ్డి గూడా చౌదర్పల్లి గేటు దగ్గర పగిలి పోవడం తో దాదాపుగా 10 రోజులుగా పాలమూర్ లో నీటి సమస్య తీవ్రంగా ఉండడం తో ప్రజ పాలనలో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 14 వ వార్డ్ వీరభద్ర కాలనీ వీరన్న పేట్ లో వాటర్ ట్యాంకులతో నీటి సరఫరా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండి మల్లేష్ యాదవ్



# మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆగ్రహం





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం) శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంకుబండు తో పాటుగా, ఇండోర్ స్టేడియంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నల్లచెరువు ట్యాంక్ బండ్ పై సుందరీకరణ పనుల్లో భాగంగా చేయించిన ఏర్పాట్లను వస్తు సామాగ్రిని స్వయంగా పరిశీలించారు. ట్యాంక్ బండ్ పై సరైన నిర్వహణ లేక కొద్ది కాలం క్రితం నాటిన మొక్కలు కూడా ఎండిపోయి కనిపించడంతో మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన వనపర్తి లైటింగ్ బోర్డు, ఇతర వస్తువులు సైతం పగిలిపోయి కనిపించడంతో వస్తువులను ఏర్పాటు చేయడమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అంటూ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వాటన్నింటినీ మళ్ళీ పునరుద్ధరించాలని, మొక్కలను సైతం తిరిగి నాటించేలా కాంట్రాక్టర్ కు సూచించాలని కలెక్టర్ ఆదేశించారు.దాంతోపాటుగా ట్యాంక్బండ్ కి ఇరువైపులా ఆర్చితోపాటు గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలస్యం చేయకుండా ఈ పనులన్నీ సరితగా తిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. తిరిగి మొక్కలు నాటిన అనంతరం మొక్కలు పాడవకుండా ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజలకు సూచన

## - దీపావళి సీజన్‌లో ఆన్‌లైన్ మోసాల నుండి జాగ్రత్త!

**- దీపావళి సందర్భంగా స్పెషల్ ఆఫర్లు, భారీ డిస్కౌంట్లు, గిఫ్ట్ లింకులు అంటూ సోషల్ మీడియా, మెసేజ్‌లు, ఈమెయిల్‌లు, వెబ్‌సైట్ల ద్వారా ప్రజలకు మోసం**



మహబూబాబాద్,అక్టోబర్,17,క్రైమ్ రిపోర్టర్ (నిజం న్యూస్) శుక్రవారం రోజు జిల్లా పోలీసు అధికారి,సుధీర్ రమ్నాథ్ కేకన్, ఐపీఎస్ ఒక ప్రకటన జరిచేశారు.సైబర్ నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి, బ్యాంక్ వివరాలు, ఓటీపీ లు, యూపీఐ పిన్‌లు తీసుకొని ఖాతాల్లోని డబ్బులను దోచుకుంటున్నారు హెచ్చరిక: అక్టోబర్ 1 నుండి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 390 మంది మోసపోయి రూ. 8.5 లక్షల వరకు నష్టం కలిగింది మోసగాళ్ల విధానం నకిలీ షాపింగ్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను ఆకర్షించడం వాట్సాప్, సమ్మెస్, టెలిగ్రామ్ ద్వారా ఫిషింగ్ లింకులు పంపడం యాప్ డౌన్‌లోడ్ చేయమని చెప్పి బ్యాంక్ వివరాలు సేకరించడం గూగుల్‌లో నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు చూపించడం ( ప్రజలకు సూచనలు) ధృవీకరించిన వెబ్‌సైట్లు మరియు అధికారిక యాప్స్ ద్వారానే కొనుగోలు చేయండి టెలిగ్రామ్ లేదా ఇతర లింక్‌ల ద్వారా ఏపీకి ఫైల్స్ డౌన్‌లోడ్ చేయవద్దు ఎవరికీ బ్యాంక్ వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్‌లు పంచుకోవద్దు ముందుగానే చెల్లింపులు చేయకుండా, " క్యాష్ ఆన్ డెలివరీ సదుపాయాన్ని వినియోగించండి ఎలాంటి మోసాలు జరిగిన వెంటనే 1930 నంబరుకు కాల్ చేయండి లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. గో ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి మోసపోకుండా జాగ్రత్త ౦ అవగాహనే రక్షణ సైబర్ నేరాల నుండి రక్షణ కోసం: 📞 1930

# పెద్దపల్లి లో..టాస్క్ ఐ 4టివై 2.0 ఫిజికల్ ఐడియాథాన్ విజయవంతం



**- (స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా.. యువత అద్భుతమైన ఆలోచనలు)**

రామగుండం అక్టోబర్ 17,( నిజం న్యూస్)పెద్దపల్లి,17.10.2025 తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో.. రాష్ట్ర యువతలో నైపుణ్యం మరియు ఔత్సాహిక పారిశ్రామికతను ప్రోత్సహించే లక్ష్యంగా నిర్వహించిన 'టాస్క్ ఐ 4 టి వై (ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్)2.0 ఫిజికల్ ఐడియాథాన్' పెద్దపల్లి జిల్లాలో ఘనంగా జరిగింది.పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. 'వోకల్ ఫర్ లోకల్'(ఒకల్ ఫర్ లోకల్) థీమ్‌తో స్థానిక సమస్యలకు నూతన పరిష్కారాలు,వ్యాపార నమూనాలను అందించేలా ఈ ఐడియాథాన్‌ను రూపొందించారు. ముఖ్యాంశాలు: ఔత్సాహిక ప్రదర్శన: పెద్దపల్లి జిల్లాలోని, ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ,జేఎన్టీయూ మంథని,మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ కాలేజీల నుండి, హాజరైన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్స్(ఆర్%డ% డీ) మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అద్భుతమైన ఆలోచనలు: ఐడియాథాన్‌లో పాల్గొన్న యువత స్థానిక వనరులను,సమస్యలను పరిష్కరించడానికి, ఉపయోగపడే విధంగా వినూత్నమైన ఆలోచనలు,డిజిటల్ పరిష్కారాలను సమర్పించి ప్రదర్శించారు.అధికారుల ప్రశంస:ఈ కార్యక్రమానికి,టాస్క్ ఉన్నతాధికారులు హాజరై,యువత యొక్క సృజనాత్మకతను,సమస్య పరిష్కార నైపుణ్యాన్ని ప్రశంసించారు.ఈ సందర్భంగా,టాస్క్ ఐ4 టివై ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరఖ్య మాట్లాడుతూ,స్థానిక ప్రతిభను వెలికితీసి,వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తే,మన యువత గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారు.ఐ 4టి వై2.0 అనేది ఆ దిశగా టాస్క్ చేస్తున్న ఒక బలమైన ప్రయత్నం. అని తెలిపారు. టాస్క్జిల్లా మేనేజర్ గంగాప్రసాద్ ఐలినేని మాట్లాడుతూ, "పెద్దపల్లి జిల్లాలో యువత ఐటీ మరియు స్టార్టప్ రంగాల్లో అద్భుతమైన ఆసక్తిని కనబరుస్తున్నారు. వారికి అవసరమైన నైపుణ్యం,శిక్షణ,వేదిక అందించడానికి,టాస్క్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది,అని తెలియజేశారు.ఈ ఐడియాథాన్‌లో ప్రతిభ కనబర్చిన ఆలోచనలకు మెంటర్‌షిప్,ఇంక్యుబేషన్ సపోర్ట్ అందించి వాటిని వాస్తవ వ్యాపారాలుగా మార్చడానికి,టాస్క్ కృషి చేయనుంది.(ఫొటో క్యాప్షన్: పెద్దపల్లి లో..టాస్క్ రీజినల్ సెంటర్‌లో జరిగిన ఐ 4టి వై2.0 ఫిజికల్ ఐడియాథాన్‌లో 45 ఆవిష్కరణ లు కమిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ జేఎన్టీయూ టెక్నాలజీ,మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజ్,3 కళాశాల లు 210 విద్యార్థులు పాల్గొన్నారు. (ప్రోగ్రామ్ లో..టాస్క్ ఐ 4 టి వై ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరఖ్య,జిల్లా మేనేజర్ గంగాప్రసాద్ ని,పెద్దపల్లి రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ కౌశల్య,అర్జున్ కుమార్, సంకీర్త్ సీరం హెడ్ హెల్ద్ హై ఫౌండేషన్ అధికారులు మరియు యూనిటీ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్,చొప్పరి వంశీ,ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ అశోక్ ప్రభాకర్ పాషా,కాలేజీ టి పిఓఎస్.లు పాల్గొన్నారు.




# కార్మికుల మెడపై ఉరితాడులా ఉన్న జీవోను రద్దు చేయాలి

**- జీపీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**
**- జీపీ జిల్లా మహాసభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య**



మహబూబాబాద్, అక్టోబర్, 17,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)మల్టీ పర్పస్ వర్కర్ విధానం వలన రాష్ట్రంలో 200 మంది కార్మికులు చనిపోయారని, కార్మికుల మెడపై ఉరితాడులా ఉన్న జీవో 51ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా మహాసభ జిల్లా కేంద్రంలోని జగన్నాధం భవనంలో జరిగింది. ఈ మహాసభకు మొయినుద్దీన్, సుధాకర్, చంద్రకళ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయితీ కార్మికులు 60 వేల మంది ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతినిత్యం గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా తదితర అనేక పనులు చేయడం జరుగుతుందని కానీ వేతనాలు ప్రతినెల రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వలన రాష్ట్రంలో 200 మందికి పైన కార్మికులు చనిపోయారని ఇన్సూరెన్స్ సౌకర్యము లేక కార్మికుల కుటుంబాలు వీధిన పడ్డాయని ఈ విధానం మార్చాలని అనేకమార్లు పోరాటాలు చేసినట్లు తెలిపారు 24న ఛలో గార్లసిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ఈ మహాసభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారానికై అనునిత్యం కార్మికులకు అండగా సిఐటియు నిలిచిందని వివరించారు. కార్మిక సమస్యలను పరిష్కరించాలని పోరాటాలను ఉధృతం చేసే దిశగా భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన కొరకు పంచాయితీ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు ఈనెల 24,25 తేదీల్లో గార్ల మండల కేంద్రంలో జరుగనున్నాయని తెలిపారు. 24వ తేదీన గార్లలో భారీ ర్యాలీ జరుగుతుందని కార్మికులు గార్లకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నూతన జిల్లా కమిటీ ఎన్నిక అనంతరం 35 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎండి మొయినుద్దీన్ ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య, లతీఫ్, దాసు, యాదగిరి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా బండ్ల అప్పిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా లచ్చయ్య, యాకయ్య, అశోక్, ఉపేంద్రాచారీ, చంద్రకళ, కోశాధికారిగా ధర్మారపు సుధాకర్ లను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, యూనియన్ జిల్లా నాయకులు దస్తగిరి, ఆదిశేషులు, వెంకటయ్య, బాబు, సురేష్, రమేష్, ప్రసాద్, విజయ, అనిత, ఉమ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**- ప్రతీ గ్రామంలోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి**
**- పార్టీ నేతలు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి**
**- ప్రజా పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి**
**- ప్రతి కార్యకర్తకూ నేను అండగా నిలబడుతా**
**- కాంగ్రెస్ బలపరచడమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యం**
**- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దిశానిర్దేశం**



జడ్చర్ల,అక్టోబర్17(నిజంచెపుతాం) కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ సత్తాను చాటాలని, ప్రతీ గ్రామంలోనూ విజయకేతనాన్ని ఎగురవేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకూ తాను అండగా నిలబడతానని, అలాగే పార్టీ శ్రేణులు కూడా పార్టీని విజయపథంలో నడిపించడంలో తనకు సహకారం అందించాలని కోరారు. డీసీసీ ఎన్నికలపై అభిప్రాయాలను సేకరించడం కోసం కాంగ్రెస్ అధిష్టానం నిర్వహిస్తున్న సంఘటన్ సృజన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త తన బలమని చెప్పారు. కార్యకర్తలు అందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిగానే భావిస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలు కూడా ప్రజాదరణ చూరగొని. పార్టీకి విజయాలను అందించడంలో తనకు అండగా నిలవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నేతలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని, అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా ప్రతీ స్థానంలోనూ పార్టీ అభ్యర్థులు గెలిచేలా చూడాలన్నారు. దీని కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, గడచిన 22 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త కూడా కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడరే అని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకోవడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకం అవుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జడ్చర్ల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటించారు. నియోజకవర్గంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నవోదయ విద్యాలయం, త్రిపుల్ ఐటీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఏటీసీ లను మంజూరు చేయించానని గుర్తు చేసారు. నియోజకవర్గంలో విద్యుత్ కొరతను నివారించేందుకు ఇప్పటికే 21 సబ్ స్టేషన్లు మంజూరు చేయించాననీ ప్రస్తావించారు.అదేవిధంగా ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు పూర్తి స్థాయిలో సాధించే దిశగా కృషి చేస్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్, కర్ణాటక ఎంఎల్సీ ఎం. నారాయణస్వామి, టిపీసీసీ అబ్జర్వర్ లుగా రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జాకీర్ ఉస్మాన్, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్మన్, మార్కెట్ చైర్పర్సన్, కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, యువజన,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టైం స్కేల్,కార్మికుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- ఉద్యాన కళాశాల ఖాళీ సంబంధిత పోస్టులలో ప్రభుత్వ జీవో ప్రకారం టైం స్కేల్ కార్మికుల కుటుంబాలకు అవకాశం కల్పించకుండా హిస్టారీతిన జరిగిన నియామకాలను నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో టైమ్ స్కేల్ ఉద్యోగుల మరియు కార్మికుల ఆందోళన**
**- టైం స్కేల్,కార్మికుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి డిమాండ**



మహబూబాబాద్, అక్టోబర్, 17,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉద్యాన కళాశాల ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో టైం స్కేల్ ఉద్యోగుల మరియు కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆందోళన నిర్వహించారు ఈ ఆందోళనకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మల్యాల భూమిని నమ్ముకుని నాటి నుండి నేటి వరకు మట్టిలో పనిచేస్తున్న టైం స్కేల్ కార్మికులను వదిలి హిస్టారీతిన ప్రభుత్వ జీవో కు వ్యతిరేకంగా కొంతమంది అధికారులు పోస్టులను భర్తీ చేస్తున్నారన్నారు ప్రభుత్వ జీవో ప్రకారం కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న వారికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని టైమ్ స్కేల్ కార్మికులుగా పనిచేసే మరణించిన కుటుంబాలకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు భర్తీ చేస్తే ఊరుకోమని దశలవారీగా ఉద్యమాలు ఉధృతం చేస్తున్నామన్నారు టైం స్కేల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు వయోపరిమితి 61 సంవత్సరాల వరకు వర్తింపజేయాలి అన్నారు సహజ మరణం పొందిన వారికి పది లక్షల రూపాయలు అందజేయాలన్నారు గ్రాట్యూటీ మూడు లక్షల రూపాయల వరకు ఇవ్వాలన్నారు లేనియెడల ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా ఏడి వెంకటలక్ష్మి ఏవో రజనీకాంత్ సైంటిస్ట్ కత్తుల నాగరాజు గార్లకు వినతిపత్రం అందించి సమస్యను బి అజయ్ సారధి రెడ్డి వివరించారు ఈ ఆందోళనలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ వెలుగు శ్రావణ్, పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న బానోతు లింగ్యానాయక్ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ శ్రీరాములు ఇమామ్ హుస్సేన్ షరీఫ్ వెంకన్న ఎల్లయ్య సూరయ్య మెహబూబి ఐలమ్మ ఎల్లమ్మ యాకమ్మ కతీజ కళమ్మ వేణు ఉపేందర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ ఫర్ జస్టిస్" విజయవంతం చేద్దాం

**- అఖిల భారత పద్మశాలి సంఘం పిలుపు**
**- సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 17(నిజం న్యూస్)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలనే డిమాండ్‌తో శనివారం (18న) జరగనున్న "బీసీ బంద్ ఫర్ జస్టిస్" కు అఖిల భారత పద్మశాలి సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది.సంఘం నర్సంపేట అధ్యక్షులు గాజుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ సంయుక్తంగా ఈ మేరకు పిలుపునిచ్చారు.వారు మాట్లాడుతూ, బలహీన వర్గాలకు చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడం, స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గడం వలన బీసీలకు రాజకీయ అవకాశాలు క్షీణించాయని తెలిపారు. బీసీల హక్కుల పరిరక్షణకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ప్రదర్శించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి, బంక పరమేష్, చేంద్రశేఖర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీసీ బందుకు బీసీ ఆజాది ఫెడరేషన్ మద్దతు.

**- జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్**



జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)అక్టోబర్ 17: అక్టోబర్ 18 బీసీ బందుకు మద్దతుగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ మద్దతు తెలుపుతూ బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ మాట్లాడుతూ.. బిసి జేఏసీలో భాగంగా పాల్గొని 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో ప్రభుత్వా విఫలము అయినందున ఈ బీసీ బందుకు పిలుపునిచ్చాం. బీసీలకు రిజర్వేషన్ అన్ని పార్టీల అగ్రకులాల అగ్రనాయకత్వం బీసీలపై చూపిస్తున్న కపట ప్రేమపై తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు వారు తీసుకుంటున్న వ్యతిరేక కార్యక్రమాలను తిప్పికొడుతూ బీసీలకు మేమెంతో మనకంత రిజర్వేషన్ సాధించాలి. పార్టీలకు అతీతంగా బీసీలందరూ గ్రామస్థాయి నుంచి ఏకమై బీసీలకు రిజర్వేషన్ ఆవశ్యకత వివరిస్తూ ఉద్యమాన్ని బలవృతం చేయాలని బీసీల వారి పిల్లల విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో నష్టపోతున్న విధానాన్ని వివరించి గ్రామ గ్రామాన చైతన్యం తీసుకురావాలని తమ పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా పనిచేయాలని తెలంగాణ ఉద్యమం కంటే ఎక్కువ స్థాయిలో ఈ ఉద్యమం తీవ్రత ఉండాలని అగ్రవర్ణాల మెడలు వంచి బీసీలకు రాజ్యాధికారం సాధించాలని ఉద్దేశంతో ఏర్పడిన బీసీ జేఏసీకి పూర్తి మద్దతు తెలుపుతూ బీసీ ఆజాద్ ఫెడరేషన్ రానున్న రోజుల్లో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు.

# బీసీ సంఘాల రాష్ట్ర బంద్‌కు సేవాలాల్ సేన మద్దతు

**- సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోత్ సంతోష్ నాయక్**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 17 (నిజం న్యూస్):బీసీ వర్గాల హక్కుల సాధన కోసం బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు సేవాలాల్ సేన పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ నెల 18న జరగనున్న బంద్‌ను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోత్ సంతోష్ నాయక్ పిలుపునిచ్చారు.వారు మాట్లాడుతూ, బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు చేస్తున్న ఉద్యమం న్యాయసమ్మతమని, ఆ హక్కుల కోసం ప్రతి బీసీ వర్గం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.గవర్నర్, రాష్ట్రపతి ఇప్పటివరకు బీసీలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోవడం దురదృష్టకరమని, ఇది బలహీన వర్గాలపై జరిగిన అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిఓ నంబర్ 9 ఆర్డినెన్స్ పై హైకోర్టు విధించిన స్టే నిర్ణయం బీసీల రాజకీయ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు."బీసీలకు రిజర్వేషన్లు అంటే అది కేవలం రాజకీయ అంశం కాదు, సమాజ న్యాయం సాధనకు సంబంధించిన హక్కు. ఈ బంద్ ద్వారా బీసీల గొంతు ప్రభుత్వం వినాల్సిందే" అని సంతోష్ నాయక్ స్పష్టం చేశారు.అదే సమయంలో, సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం ఈ మద్దతు ప్రకటిస్తున్నామని, జిల్లాలోని అన్ని మండల కమిటీలను బంద్ విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ వర్గాల ఆత్మగౌరవం కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బంద్‌లో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి తమ ఐక్యతను చూపించాలని పిలుపునిచ్చారు.

# అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్...

**- సంకెళ్ళు మోస్తున్న మీడియాకు షోయబ్ స్ఫూర్తి**
**- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో ఘనంగా105 వ జయంతి వేడుకలు**



కొత్తగూడ మండల రిపోర్టర్ అక్టోబర్ 17(నిజం న్యూస్)పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక ,విలువల కోసం మరియు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన జర్నలిస్టు యోధుడు షోయబుల్లాఖాన్ అని,, ప్రస్తుతం మతోన్మాదం దేశమంతటా మరోసారి ప్రజ్వ రిల్లుతున్న ప్రస్తుత తరుణంలో షోయబుల్లా ఖాన్ పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ పాషా అన్నారు...మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతి ఆవరణంలో నిర్వహించిన షోయబుల్లాఖాన్ 105వ జయంతి సందర్భంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువు కొని ప్రభుత్వోద్యోగంలో చేరకుండా ఆదాయం తక్కువైనప్పటికీ జర్నలిస్టు వృత్తిని ఎంచుకున్నాడు. జీ హుజూర్ అనకుండా స్వేచ్ఛగా బతకడమే గాకుండా పదిమందిని చైతన్యపరిచేందుకు పత్రిక రంగమే గొప్పదని తలిచిండు.. మొదట 'తేజ్' అనే పత్రికలో పనిచేసి నిజాం ప్రభుత్వాన్ని, అధికార వర్గాన్ని విమర్శించడంతో దాన్ని నిషేధించారు. ఇవ్వాళ పత్రికా స్వేచ్ఛర్యాంకింగ్ ల్లో మొత్తం 180 దేశాల్లో ఇండియా 161వ స్థానంలో ఉన్నది. 'రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్' అనే సంస్థ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జర్నలిస్టు రాణా అయూబ్ పోస్టులను ప్రభుత్వ ఆదేశా లకు తలొగ్గి 'ట్విటర్' సంస్థ తొలగించింది. జర్నలి స్టు రవీష్కుమార్, తులసి చందు ఇట్లా వందలాది ప్రశ్నించే వారిని ట్రోలింగ్ చేయడం, కొన్ని చోట్ల భౌతిక దాడులకు గురి చేయడం నిత్యకృత్యమయింది అని, ఇట్లా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్న ప్రస్తుత తరుణంలో దేశ ఐక్యత, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసే, నిజాల్ని వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన వీరుడు షోయబుల్లా ఖాన్ ను మళ్ళీ మళ్ళీ స్మరించుకోవాలని, షోయబుల్లా ఖాన్ హత్య ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, పత్రికా స్వేచ్ఛకు పెద్ద విఘాతం అని,ంఆయన చనిపోయి 80 ఏండ్లయిన తర్వాత కూడా ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదాన్ని మీడియా ఎదుర్కొంటున్నది. ఈ కార్యక్రమం లో ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్,జంగాల వినయ్ కుమార్,మహమ్మద్ అజ్మీర్,శెట్టి పరుశురాం, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసు వెంకటేశ్వర్లు ,ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, రాకేష్,శ్రీహరి, ముఖ్య సలాదారులు సునీల్,రాజు కుమార్, చాపల శ్రీనివాస్,దామెర అశోక్,తాటి సుదర్శన్,దేవేందర్,బిక్షపతి,అశోక్,నరేష్,సుధాకర్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 108 సిబ్బంది ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన సదస్సు




మహబూబాబాద్, అక్టోబర్, 17,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మహబూబాబాద్ 108 ఎమర్జెన్సీ సర్వీసు సిబ్బంది చేపట్టారు అత్యవసర పరిస్థితుల్లో కార్డియాక్ అరెస్ట్ అయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలి, రోడ్ యాక్సిడెంట్, పాము కాటు, గర్భిణీ స్త్రీలకు అవసరమైనప్పుడు 108 సేవలను ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ గౌడ్, ఈఎంటి బంగారి, సిబ్బంది రమణ, పైలట్ నెహ్రూ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బీసీ సంఘాల బంద్ విజయవంతం చేయాలని పిలుపు

**- నర్సంపేట బీఆర్ఎస్వీ అధ్యక్షుడు దేవోజు హేమంత్**




నర్సంపేట, అక్టోబర్ 17 (నిజం న్యూస్):బీసీలకు రాజకీయ, విద్యా రంగాల్లో తగిన గుర్తింపు మరియు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన "తెలంగాణ రాష్ట్ర బంద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు దేవోజు హేమంత్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బంద్‌కు, మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు.హేమంత్ మాట్లాడుతూ, "గత ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను రాజకీయంగా, విద్యాపరంగా అణగదొక్కుతూ, వారిని కేవలం ఓటు బ్యాంక్‌లా వాడుకుంది. ఇప్పుడు అదే పార్టీ మళ్లీ బీసీలతో రాజకీయ నాటకాలు ఆడే ప్రయత్నం చేస్తోంది. ఈ సారి బీసీలు మోసపోవరు," అని తీవ్రంగా విమర్శించారు.అలాగే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని, ఆ బిల్లును ఢిల్లీ వరకు తీసుకెళ్లి సాధించడమే లక్ష్యమని తెలిపారు."ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం లాగే, ఈ సారి 'బీసీ రిజర్వేషన్ ఉద్యమం' కూడా తెలంగాణలో చరిత్ర సృష్టించాలి. ఇది కేవలం బీసీల కోసం మాత్రమే కాదు, సమాజ న్యాయం కోసం జరగాల్సిన పోరాటం" అని హేమంత్ అన్నారు.నర్సంపేట పట్టణంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలు, విద్యాసంస్థలు రేపటి బీసీ బంద్‌కు మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు."బీసీ విద్యార్థి సమూహం ఏకతాటిపైకి వస్తే, రిజర్వేషన్ హక్కులను సాధించడం కేవలం సమయ సమస్య మాత్రమే అవుతుంది," అని దేవోజు హేమంత్ ధైర్యంగా పేర్కొన్నారు

# శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాస ముగింపు ఉత్సవాలు





**- పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ మరియు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) అక్టోబర్ 17: భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో శుక్రవారం మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ముగింపు ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, పోషణ మాసంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు 4వ స్థానం లభించడం పట్ల మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని అభినందించారు. చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్‌వాడి సిబ్బందిపై ఉందని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇళ్లలో సహజసిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు. తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, వసతి గృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.నెల రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్ వాడి సిబ్బందిని అభినందించారు. అంగన్ వాడి సేవల్లో భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

**- పెద్దపల్లి కలెక్టరేట్ లో నిర్వహణ**



రామగుండం అక్టోబర్ 17, (నిజం న్యూస్)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో (17 అక్టోబర్)సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం పెద్దపల్లి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ గారి నేతృత్వంలో.. నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా.ప్రశాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,రామగుండం పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు.అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డా.వాణిశ్రీ మాట్లాడుతూ,"గుండె పోటు వంటి హఠాత్ ఆరోగ్య సమస్యలు నివారించాలంటే జీవన శైలి లో మార్పులు తెచ్చుకోవాలి.నిత్యం వ్యాయామం చేయాలి, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి,బరువు నియంత్రణలో పెట్టాలి" అని సూచించారు. ఆమె మాట్లాడుతూ, "ఒకరు ఆకస్మికంగా కుప్పకూలితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలి.వెంటనే 108 కు సమాచారం ఇచ్చి,సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు.ఈ పరిజ్ఞానం సాధారణ పౌరులకు కూడా ఉండటం ఎంతో అవసరం.ఇది ప్రాణాల్ని రక్షించగల సామర్థ్యాన్ని అందిస్తుంది"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో..ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్.రాజమౌళి,డా. కె.వి.సుదాకర్ రెడ్డి,డా.బి. కిరణ్ కుమార్,డా.నిస్సీ క్రిస్టినా,డా.మమత,జిల్లా అధికారులు మాధవి, రంగా రెడ్డి,నరేష్,రవీందర్ సహా జిల్లాలోని పలువురు అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేను కూడా సీఎం అవుతా.. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



జడ్చర్ల అక్టోబర్ 17 (నిజం చెపుతాం)మరో రెండుసార్లు.. నన్ను ఎమ్మెల్యేగా.. గెలిపిస్తే నేను కూడా సీఎం అభ్యర్థిని అవుతాను అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం జడ్చర్లలో డీసీసీ అధ్యక్షుడి ఎంపికకు సంబంధించి జరిగిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మంత్రుల నియోజకవర్గాలకే నిధులు వెళుతున్నాయి. ఒకసారి కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో చూడండి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం వల్ల దాదాపుగా రూ.5000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.. మంత్రుల నియోజకవర్గాలలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు పనులు జరుగుతున్నాయి అన్నారు. నా జడ్చర్ల నియోజకవర్గం ప్రజలు ఎన్నో ఆశలతో నన్ను ఎన్నికలలో గెలిపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతకైనా పోరాడుతాను అని చెప్పారు. ఇంకో రెండు సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. నేను కూడా సీఎం అభ్యర్థిని అవుతా.. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాను అని ఎమ్మెల్యే చెప్పారు

# 18 న రేపటి బంద్‌ను జయప్రదం చేయండి

**- కేంద్రంపై ఒత్తిడి చేద్దాం రిజర్వేషన్లు సాధించుకుందాం**



తొర్రూరు టౌన్ అక్టోబర్ 17(నిజం చెప్పుతాం) నేడు విశ్రాంతి భవనంలో వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం సిపిఐ ఎంల్ మాస్ లైన్ సిపిఐ ఎంల్ న్యూడమోక్రసీ లు సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నేతలు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమా బిక్షపతి మాట్లాడుతూ రేపు జరిగే బందును జయప్రదం చేయాలని తొర్రూరు పట్టణ వ్యాపారస్తులకు విద్యాసంస్థలకు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని కోరారు ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ముంజ%శీ%పల్లి వీరన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆలకుంట్ల సాయిలు, లింగన్న, హెచ్ యాకయ్య లు రేపటి బందులో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు కేంద్ర బిజెపి పై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్లు సాధించటానికి ముక్తకంఠంతో పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు మోడీ వద్దకు వెళ్లే ధైర్యం లేక బీసీలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం చేసి పంపిన ఆర్టికల్ 9 లో పెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే ఇవ్వాలన్నారు. రేపు జరిగే బందులో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. తొర్రూర్ డివిజన్ వ్యాప్తంగా వామపక్ష పార్టీలు బీసీ సంఘాలను కలుపుకొని రేపటి బందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వామపక్షాల నేతలు బందు మహేందర్, గజ్జి యాకయ్య, బిక్షపతి, ఊడుగుల గంగ సోములు, లింగాల లింగా చారి, ఎడ్ల శ్రీను, పసుల యాకయ్య, మంగళపల్లి మల్లయ్య, ఉడుత వేణు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో శ్రీ వెంకటేశ్వర మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభం



కొత్తగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 17: కొత్తగూడ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెలుబెల్లి మాజీ సర్పంచ్ రిబ్బన్ కటింగ్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలంలోని మెడికల్ షాపుల యజమానులు, వ్యాపార వర్గాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్ననాటి నుంచీ కష్టపడి తన జీవితంలో ఎదుగుదల సాధించిన వెలుబెల్లి కవలలు శ్రీనివాస్, వెంకటేశులు అభినందనీయులని పాల్గొన్న వారు ప్రశంసించారు.ప్రజలకు నాణ్యమైన మందులు, సరసమైన ధరల్లో అందించడం ద్వారా స్థానికులకు మేలు చేసే విధంగా ఈ స్టోర్ సేవలందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కొత్తగూడెం మండల ప్రజలు, నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఏ ఫైలు ఉండకుండా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి





మహబూబాబాద్, అక్టోబర్, 17, టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్) శుక్రవారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అధ్యక్షతన జిల్లాలో ఉన్నటువంటి ఇరవై ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు సీనియర్ అసిస్టెంట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడ్మినిస్ట్రేషన్ గురించి ట్రైనింగ్ తీసుకోవడం జరిగినది. దాన్లో భాగంగా నేషనల్ ప్రోగ్రామ్స్ అన్నిటిని ఆన్లైన్లో అప్డేట్ చేస్తూ, వాటికి వచ్చిన ఫైనాన్స్ మ్యాటర్స్ ని ఎప్పటికప్పుడు సీనియర్ అసిస్టెంట్స్ ఫాలోఅప్ చేస్తూ, మూడు నెలలు లేదా ఆరు నెలలకు ఒకసారి ఆడిట్ చేపించుకోవలసినదిగా తెలిపినారు. అలాగే పెండింగ్లో ఏ ఫైలు ఉండకుండా ఎప్పటికప్పుడు ఉద్యోగుల యొక్క మరియు ప్రోగ్రాంల యొక్క బిల్లులను చేయవలసిందిగా కోరడమైనది. ఉద్యోగులందరికీ కోఆర్డినేషన్ చేసుకుంటూ కోపరేషన్ గా డ్యూటీలలో పాల్గొనే విధంగా ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రజల ఆరోగ్య సమస్యలను నివృత్తి చేస్తూ ప్రజల మధ్య ఉండే విధంగా అందరు సహకరించాలని వివరించడం జరిగినది.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్17,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం స్థానిక ఎండిఓ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి,ముఖ్య అతిథిగా పాల్గొని,మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దంటిక కిష్టయ్య%-%లక్ష్మమ్మ,కుమార్తె లోకేశ్వరి, పచ్చిపాల చిన్న పాపయ్య %-% పద్మ,కుమార్తె,ప్రియాంక,లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జక్కడి జంగారెడ్డి,ముద్దంగుల నరసింహ్మా, కిషన్ నాయక్,లోడె రఘు,బిచ్చ నాయక్,లింగస్వామి,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



స ం స ్థ ా న్ నారాయణపురం,అక్టోబర్17, (నిజం చెపు తాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వాకులు సిలివేరు సైదులు సైదులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,జక్కిడి జంగారెడ్డి,ఎండి అక్బర్ అలీ,ఉప్పల లింగస్వామి,మునగాల రమణారెడ్డి,ముద్దంగుల నరసింహ,నోముల మాధవరెడ్డి,మందుగుల బాలకృష్ణ,కిషన్ నాయక్,బీసీ సంఘం నాయకులు కార్తీక్ గౌడ్,రత్తుపల్లి యాదయ్య,అంతటి స్వామి,తదితరులు పాల్గొన్నారు.ఈ కంటి వైద్య శిబిరంలో కొంతమంది కంటి పరీక్షలను చేసుకోవడం జరిగినది.అవసరమైన వారికి కళ్ళ జోళ్లను,అందించారు.


# సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం






సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్17,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దాన్యం కొనుగోలు కేంద్రం పిఎసిఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి,తో కలిసి స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ప్రారంబోత్సవం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ జక్కడి జంగారెడ్డి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరతో పాటు సన్న వడ్ల రకాలు 500 బోనస్ వినియోగించుకోవాలని రైతులను విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు కొనుగోలు కేంద్రంలో రైతులకు కావలసిన సకల సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఓ ఆఫీస్ నుండి అసిస్టెంట్ రిజిస్టార్ సురేష్,పాక్స్ డైరెక్టర్లు బొడ్డుపల్లి గాలయ్య,ఉప్పల కృష్ణ, ముత్యాల అంజయ్య,కిషన్ నాయక్, పారిజాత,శంకర్,అగ్రికల్చర్ సిబ్బంది, పాక్స్ సిబ్బంది,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగల రమణారెడ్డి,ముద్దంగుల నరసింహ్మా,ఉప్పల లింగస్వామి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బిచ్చునాయక్,లోడె రఘు,రైతులు తదితరులు,పాల్గొన్నారు.

# ట్రినిటీ హైస్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు





చౌటుప్పల్,అక్టోబర్17 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేందంలోని ట్రినిటీ హైస్కూల్ లో ముందస్తుగా దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు.స్కూల్ ఉపాధ్యాయినిలు పిల్లల చేత దీపాలు వెలిగించి,అనంతరము బాణాసంచా,టపాసులు పేచ్చారు.అనంతరం చిచ్చుబుడ్లు వెలిగించి, పిల్లలు సంతోషాల మధ్య ఆనందంగా గడిపారు.ఈ సందర్బంగా స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జయిని మంజుల మాట్లాడుతూ...చీకటిపై వెలుగు సాధించిన విజయంగా దీపావళి పండుగను జరుపుకుంటారన్నారు. నరకాసురుని వధించిన సందర్భంగా ప్రజలు సంతోషంతో దీపాలు వెలిగించి,బాలసంచ కాల్చి ఈ పండుగను ఆనవాయితీగా జరుపుకుంటారని అన్నారు.అలాగే దీపావళి రోజున ఇంటి ముందు దీపములు వెలిగించి లక్ష్మీదేవిని పూజించడం,కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడం జరుగుతుందన్నారు.పిల్లల చేత దీపములు వెలిగించి,నరకాసురుని చిత్రపటం దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు మరియు సమన్వయకర్తలు లవ కుమారి,అనూష,పూజా రెడ్డి,సుమలత,స్వరూప, భార్గవి,చందన,జ్యోతి, శిరీష,అనసూయ,హారిక,సింధు,లావణ్య,సంతోష,రాణి తదితర ఉపాధ్యాయునీయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమనపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత డెప్యుటేషన్లు రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్17:నిజం చెపుతాం (మహేష్) :- భువనగిరి నియోజకవర్గ పరిధిలోని భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల డెప్యుటేషన్ల కారణంగా బోధనా సిబ్బంది కొరత ఏర్పడటంపై గ్రామ ప్రజలు మరియు పేరెంట్స్ కమిటీ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రోజు శుక్రవారం భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి, ఉపాధ్యాయుల డెప్యుటేషన్‌ను రద్దు చేయవలసిందిగా కోరుతూ ఉమ్మడి వినతి పత్రాన్ని సమర్పించారు.భీమనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులను ఉన్నతాధికారులు ఇటీవల ఇతర పాఠశాలలకు లేదా కార్యాలయాలకు డెప్యుటేషన్‌పై పంపారు.దీని కారణంగా పాఠశాలలో బోధనా సిబ్బంది కొరత ఏర్పడిందని, భీమనపల్లితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులు ఇక్కడ చదువుతున్నందున వారి చదువుపై ప్రతికూల ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తగిన సంఖ్యలో టీచర్లు లేకపోతే విద్యా ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, డెప్యుటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులను తక్షణమే భీమనపల్లి



పాఠశాలకు తిరిగి నియమించి, వారి డెప్యుటేషన్లను రద్దు చేయాలని గ్రామ ప్రజల తరపున బీఆర్ఎస్వీ భువనగిరి నియోజకవర్గం ప్రెసిండెట్ సిలువేరు శేఖర్ గారూఎమ్మెల్యేను గౌరవపూర్వకంగా కోరారువినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, సమస్య తీవ్రతను అర్థం చేసుకున్నానని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు తగ్గకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ డిఈఓ గారితో మాట్లాడి, భీమనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయుల డెప్యుటేషన్ల రద్దుకు ఆదేశించారు..

# రేవణపల్లిలో పీఏసీఎస్,మెప్మా ఐకేపీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్17:నిజం చెపుతాం (మహేష్) :- భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈరోజు శుక్రవారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రేవణపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పీఏసీఎస్ మరియు మెప్మా ఐకేపీ కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించారు.రేవణపల్లి గ్రామంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా, రైతులకు మరింత చేరువగా సేవలను అందించేందుకు ఉద్దేశించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు చేయూతనిచ్చే లక్ష్యంతో ఏర్పాటు పీఏసీఎస్ చేసిన మెప్మా ఐకేపీ సెంటర్‌ను కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు పెట్టుబడి, ఎరువులు, విత్తనాలు మరియు రుణాల వంటి సేవలను కేంద్రం ద్వారా మరింత వేగంగా అందించి, వారి ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు.మెప్మా ఐకేపీ సెంటర్ ప్రారంభంతో స్థానిక మహిళా సంఘాలు తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి, ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవడానికి, రుణ సౌకర్యాలను పొందడానికి ఇది వేదిక అవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత కోసం తమ ప్రభుత్వం నిబద్ధతతో



పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి, రైతుకు చేరడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి నరసింహా రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, తడక వెంకటేశం,కొట్టం కరుణాకర్ రెడ్డి,బండారి ప్రకాశ్ రెడ్డి, బోయపల్లి మల్లారెడ్డి, ఏనుగు స్వామి రెడ్డి,ఏనుగు మహిపాల్ రెడ్డి, కొంగరి ప్రకాష్,స్థానిక నాయకులు, పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులు, డిఇఓ పారిజాత మెప్మా ఐకేపీ అధికారి, మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## 30 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన నాకు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముప్పిడి సైదులు గౌడ్**

**- జిల్లా డిసిసి ఎన్నికల పరిశీలకులు శరత్ రౌత్ కు దరఖాస్తు అందజేత**

చౌటుప్పల్,అక్టోబర్17(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి సైదులు గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,ఒరిస్సా మాజి మంత్రి,యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఎన్నికల పరిశీలకులు శరత్ రౌత్ కు దరఖాస్తు అందచేశారు.శుక్రవారం భువనగిరిలో జరిగిన సమావేశంలో చౌటుప్పల్ మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైదులు గౌడ్ మాట్లాడుతూ..నేను సుమారు 30 సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నానన్నారు.యే ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేశానన్నారు.గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన



వంతు కృషి చేశానని తెలిపారు.తనకు జిల్లా అధ్యక్ష పదవి కేటాయించాలని ఎన్నికల పరిశీలకులు శరత్ రౌత్ ను కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామకుర రాజయ్య,ఉండాడి సత్యనారాయణ,డాకోజీ లక్ష్మి నారాయణ,గవ్వల నర్సింగ రావు,కొయ్యడ నర్సింహా గౌడ్,బోయ యాదయ్య,తూర్పింటి రవి తదితరులు పాల్గొన్నారు.

# బిసిల తెలంగాణ బందును విజయవంతం చేయండి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్**

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్17, (నిజం చెపుతాం):బీసీల తెలంగాణ బందును విజయవంతం చేయాలని బందుకు మద్దతు తెలిపారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నారాయణపురం మండలం మాజీ జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీల హక్కైన 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సమాజం ఐక్యంగా కృషి చేయాలి.ఈ ఉద్యమం బీసీల న్యాయ హక్కుల సాధన కోసం ప్రారంభమైన సామూహిక ప్రయత్నం అని తెలియజేశారు.ఈ కార్యక్రమం ఎటువంటి రాజకీయ వ్యతిరేకతతో సంబంధం లేని ప్రజా హక్కుల ఉద్యమం.ఇందులో అన్ని వర్గాలు,అన్ని కులాలు,అన్ని రాజకీయ శక్తులు బీసీల హక్కుల సాధనలో భాగస్వాములు కావాలి



అని పిలుపునిచ్చారు.అక్టోబర్ 18న జరిగే తెలంగాణ బంద్‌ను శాంతియుతంగా,ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- లింగయ్య మరణం హమాలీ సంఘానికి తీరని లోటు**

**- హమాలీ సంఘం అధ్యక్షులు లోడి శ్రీహరి**

ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 17(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామ హమాలీ సంఘం కార్మికుడు గర్షకోట లింగయ్య మృతి చెందరూ వారి కుటుంబాన్ని పరామర్శించిన హమాలీ సంఘం కార్మికులు వారి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లోడి శ్రీహరి మాట్లాడుతూ మాతో పాటు ప్రతీ పనిలో ముందు వుండే వారు కష్టానికే కన్నీళ్లు తెప్పించే వ్యక్తి మా నుండి దూరం కావడం చాలా బాధాకరం వారు వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారు హమాలీ సంఘానికి చేసిన సేవా మరువలేనిది. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమం లో హమాలీ సంఘం అధ్యక్షులు లోడి శ్రీహరి ఉపాధ్యక్షులు, వెంకట్ రెడ్డి మాజీ అధ్యక్షులు స్వామి,హమాలీ సంఘం నాయకులు గోపాల్,బాలయ్య, నర్సయ్య, కిష్టయ్య, అంజయ్య, అయిలయ్య, యాదయ్య, మచ్చగిరి,గోపాల్, ఉప్పలయ్య, అయిలయ్య,కుమార్,దశరథ,సంపత్,తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు శాఖలో పెన్షనర్ల అవగాహన సదస్సు

**- పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సూచనలు**

ఆలేరు అక్టోబర్ 17 (నిజం చెపుతాం)స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు శాఖ మేనేజర్ పిలుపు మేరకు గురువారం బ్యాంకు ఆవరణలో పెన్షనర్ల అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ సమావేశానికి బ్యాంక్ మేనేజర్ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని సీనియర్ పెన్షనర్ వి.బాల్ రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలు ప్రతినెల పెన్షనర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలనీ,ఫ్యామిలీ పెన్షనర్ మరణించినప్పుడు,నామినీకి రావలసిన మొత్తాన్ని ఆలస్యం లేకుండా చెల్లించాలనీ,వయోవృద్ధ పెన్షనర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకొని బ్యాంకు లావాదేవీలను వేగంగా పరిష్కరించే విధంగా,పెన్షనర్లకు పర్సనల్ లోన్లు మంజూరు చేయాలని,సూపర్ సీనియర్ పెన్షనర్లకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే ఆర్.ఐ.వి.



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షనర్ల పొదుపు డిపాజిట్లపై వడ్డీరేట్లు పెంచి,వాటిని పన్ను మినహాయింపు కిందకు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనిట్ పబ్లిసిటీ కార్యదర్శి వల్లాల మధుసూదన్,గంగిటి కృష్ణయ్య,జి.జగన్ మోహన్,సమ్మని,పంతులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువత కొత్త ఆలోచనలతో ముందుకు రావాలి..







**-భావి భారతాన్ని నిర్మించాలి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 17(నిజం చెపుతాం)ప్రపంచంలో కొత్త ఆలోచనతో జీవిద్దాంకొత్త భావి భారతాన్ని నిర్మిద్దాం యాంగ్ ఇండియా లీడర్ షిప్,(ఓన్ స్టాప్ సొల్యూషన్ ఫోర్) ఎన్జీవో ఆర్గనైజేషన్ 12వ సమావేశమును భువనగిరి మండల పరిధిలోని అనంతరం గ్రామంలోని వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల,వాత్సల్య ఫార్మసీ కళాశాలలో నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... లీడర్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ, యువత కొత్త ఆలోచనలతో ముందుకు రండిభావి భారతాన్ని నిర్మించండి అని మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చవేదిక యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ కొత్త కొత్తగా ఆలోచించండి కొత్త ఆవిష్కరణ సృష్టించండి మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని అన్నారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ పై అవగాహన కల్పించారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...నీలోని కొత్త ఆలోచనలు నీ యొక్క ప్రగతికి సోపానాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ ధరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ...కొత్తగా ఆలోచించండి కొత్త తరాన్ని సురక్షించండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ కళాశాల అధ్యాపకులు వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం,జాయింట్ సెక్రెటరీ యంపల్ల కొండల్ రెడ్డి,ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్,జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ గాజుల వెంకటేష్ గౌడ్,శ్రవణ్ రెడ్డి,సంపత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండల పరిధి గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చౌటుప్పల్,అక్టోబర్17(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిధిలోని పెద్దకొండూరు, చిన్నకొండూరు,గుండ్లభావిగూడెం,దామెర గ్రామాలలో శుక్రవారం చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అద్వర్యంలో ధాన్యపు కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య రైతులను ఉద్దేశించి ప్రభుత్వ నిబందనల ప్రకారంగా నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందవలసిందిగా రైతులకు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,డైరెక్టర్లు చప్పిడి సంజీవ రెడ్డి,గౌస్ ఖాన్,బోయ వెంకటేష్,చిమ్మల వెంకట్ రెడ్డి,పిఏసిఎస్ చౌటుప్పల్ వైస్ చైర్మెన్



చేన్నగోని అంజయ్య గౌడ్,ఏపిఎం యాదయ్య,చౌటుప్పల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్,మరియు మార్కెట్ సిబ్బంది,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ ను మార్చడానికి ముఖ్యమంత్రిని ఒప్పించలేని భువనగిరి,ఆలేరు, మునుగోడు ఎమ్మెల్యేలు

**- వెంటనే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలి**

**-మాజీ శాసనమండలి సభ్యులు,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 17(నిజం చెపుతాం)బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకపక్షంగా రూపొందించిన త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ ను మేము అధికారంలోకి వస్తే మారుస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వాన్ని,ముఖ్యమంత్రిని ఒప్పించ లేని పరిస్థితులలో తమ పదవులకు రాజీనామా చేసి త్రిబుల్ ఆర్ నిర్వాసితుల పక్షాన పోరాడాలని మాజీ శాసనమండలి సభ్యులు,మాజీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సూచించినారు.శుక్రవారం సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో త్రిబుల్ ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని,అలైన్మెంట్ ను మార్చాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాదిమంది బాధిత నిర్వాసిత రైతులతో సామూహిక నిరాహార దీక్ష-వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతారాములు పాల్గొని మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉన్నదని వెంటనే మార్చాలని కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఓఆర్ఆర్ నుండి రీజనల్ రింగ్ రోడ్డు మధ్యన 40 కిలోమీటర్ల దూరం ఉండాలని మొదటి అలైన్మెంట్లో ప్రకటించిన ప్రకారం ఎందుకు అమలు చేయడం లేదని ఎవరి ప్రయోజనాల కోసం అలైన్మెంట్ మార్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రింగ్ రోడ్ అంటే వంకలు, డొంకలు,మలుపులు ఎట్లా ఉంటాయని ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డును రద్దు చేయాలని సీతారాములు డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ...జిల్లాలో 8 మండలాలు 43 గ్రామాల్లోని వందలాది ఎకరాల విలువైన సాగుకు యోగ్యమైన,భూమే ఆధారంగా బతుకుతున్న రైతులు తమ భూములను కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికే రైతులు బస్వాపురం రిజర్వాయర్ పేరుతో,కాల్వల పేరుతో,హైదరాబాదు-విజయవాడ,హైదరాబాదు-వరంగల్ జాతీయ రహదారుల పేరు,హై టెన్షన్ విద్యుత్ స్తంభాలు,వైటీడిఏ పేరిట భూములు కోల్పోయి తీవ్ర మనోవేదనతో,మానసిక క్షోభను అనుభవిస్తూ అనేకమంది తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మార్చి భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు భూమికి బదులు - భూమి ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,ప్రస్తుతం ఉన్న బహిరంగ మార్కెట్ ధర ఘనంగా మూడింతలు రేటును కలిపి ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి మెమోరండం అందించినారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,త్రిబుల్ ఆర్ నిర్వాసితుల నాయకులు అవిశెట్టి పాండు అధ్యక్షత వహించగా ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గభ్యులు మాటూరు బాలరాజు దాసరి పాండు,బూరుగు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,సిర్పంగి స్వామి దయ్యాల నరసింహ,మాయ కృష్ణ,బోలగాని జయరాములు,గంగదేవి సైదులు,గడ్డం వెంకటేష్,సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు,శ్రీనివాస రెడ్డి,నాయకులు పల్లెర్ల అంజయ్య,వనం రాజు ఈర్లపల్లి ముత్యాలు లావుడియ రాజు వడ్డేబోయిన వెంకటేష్ గంటేపాక శివ,లలిత తదితరులు పాల్గొన్నారు.



# గవాయి పై దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

### -తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత



వలిగొండ అక్టోబర్ 17 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల అధికారి తహసిల్దార్ కు మండల అధ్యక్షుడు సలిగంజి బిక్షపతి మాదిగ, దుబ్బ దానయ్య మాదిగలు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీహార్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వాతంత్ర దర్యాప్తు చేయాలని అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తూ అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గబాయ్ బెంచ్ మీద లాయర్ల వాదనాలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగారికమైంది ఈ దాడి ప్రజాస్వామిక పూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని అన్నారు. ఈ దాడి సమస్త భారతీయులను దిబ్బంతికి గురిచేసింది దళిత పీడత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు. దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి అలాగే దాడికి వెనక ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అన్నారు. సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి అలాగే ఇలాంటి ఘటనాలు ఉన్నంత న్యాయ వ్యవస్థలో పునరావృత్వం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లను తక్షణమే పరిగణంలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్, పల్లెర్ల రామచందర్ మాదిగ, జిల్లా నాయకులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, మోత్కూరు శ్రీరాములు మాదిగ, ఎదురుగట్ల యాదగిరి బుడగ జంగం నాయకులు, ఎల్లంకి బాలయ్య, మండల నాయకులు పల్లెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొలుగోలు కేంద్రం ప్రారంభం

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ వీరాబాయి,ఏఈఓ నాగరాజు



చౌటుప్పల్,అక్టోబర్17 ( నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ ఆవరణలో ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండల తహసిల్దార్ వీరాబాయి మరియు మండల వ్యవసాయ అధికారి నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర తోపాటు,సన్న వడ్లకు క్వింటాల్ కు 5వందల రూపాయల బోనస్ ను పొందాలని తెలిపారు.అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కావాల్సిన ఏర్పాటు చేయడంతో పాటు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు చప్పిడి సంజీవరెడ్డి,గౌస్ ఖాన్,బోయ వెంకటేష్,చమ్మల వెంకట్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,ఏపిఎం యాదయ్య,చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్,సందగల్ల విజయ సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్,ఆవుల ఏసుదాస్,పెద్దగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,మార్కెట్ కమిటీ సిబ్బంది,రైతులు, హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.

# బంద్ జయప్రదం కోసం బీసీ సంఘాల బైక్ ర్యాలీ



ఆలేరు అక్టోబర్ 17 (నిజం చెపుతాం) స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జరగనున్న రాష్ట్ర బంద్ విజయవంతం కావాలని కోరుతూ శుక్రవారం ఆలేరు పట్టణంలో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ,రిజర్వేషన్ల విషయంలో బీసీలను అవమానించే విధానాన్ని అనుసరించారని ఆరోపించారు.బీసీలను నిర్లక్ష్యం చేసే పార్టీలకు ప్రజల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.రాజకీయ రిజర్వేషన్లు 50 శాతం సీలింగ్‌కి ఏ విధంగానూ విరుద్ధం కావని స్పష్టం చేశారు.ఆలేరు నియోజకవర్గంలో నేడు జరగబోయే రాష్ట్ర బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు,కన్వీనర్ కొడే మహేందర్,నాయకులు మంగ నర్సింహులు,ఆర్.జనార్ధన్,చెక్క వెంకటేష్,గంగుల శ్రీనివాస్,పుట్ట మల్లేష్,పూల నాగయ్య,మామిడాల బిక్షపతి,కేమెడీ ఉప్పలయ్య,కల్లిపోడు వయ్య,మొరిగాడి చంద్రశేఖర్,పద్మ సుదర్శన్,పరిగెల రాములు,కొల్లూరి రాజయ్య,గుండు జగన్మోహన్,చిరబోయిన కొమురయ్య,బొమ్మకంటి బాలరాజు,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా




ఆలేరు అక్టోబర్ 17 (నిజం చెపుతాం) పత్తి మరియు వరి పంటలకు రైతులకు తగిన కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) చెల్లించాలని అఖిల భారత రైతు సంఘాలు డిమాండ్ చేశాయి.అనావృష్టి,ఎరువుల కొరత,అడవి పందులు,నెమళ్ళు,కోతుల వల్ల పంటలు భారీగా నష్టపోయిన నేపథ్యంలో,రైతులు తీవ్రంగా ఆర్థికంగా దెబ్బతిన్నారని వారు పేర్కొన్నారు.రైతు చేతికి కనీసం వచ్చిన పత్తికి క్వింటాకు ₹10,500, వరికి క్వింటాకు ₹3,000 చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,మెమొరాండం సమర్పించారు.ఈ సందర్భంగా మామిడాల బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సకాలంలో ఎరువులు సరఫరా చేయకపోవడంతో పాటు,ప్రకృతి వైపరీత్యాలు రైతు పరిస్థితిని మరింత దుర్భరంగా మార్చాయి.రైతు పంటలకు తగిన మద్దతు ధర ఇవ్వకపోవడం రైతాంగానికి అన్యాయం అన్నారు.రైతులు పత్తికి క్వింటాకు ₹10,500,వరికి క్వింటాకు ₹3,000 చెల్లించాలి.మార్కెట్ యార్డులు,ఐకేపీ సెంటర్లలో వరి కొనుగోలు కేంద్రాలు వేగవంతం చేయాలి డిమాండ్ చేశారు.రైతు పంటలకు తగిన సౌకర్యాలు కల్పించాలని,మధ్య దళారుల దోపిడీని అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాల నీ పేర్కొన్నారు.ఈ ధర్నాలో ఏ ఐ కె ఎస్ రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య,మంగ నర్సింహులు,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్కె వెంకటేష్,సీపీఐ (ఎం.ఎల్.) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య,జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి,జిల్లా కోశాధికారి బర్మ బాబు,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,అలాగే అన్ రెడ్డి బాల్ రెడ్డి,చిరబోయిన కొమరయ్య,మామిడాల బాల మల్లేష్,కట్టా సమరసింహారెడ్డి,ఇక్కిరి శ్రీనివాస్,మారుజోడు సిద్దేశ్వర్,గడ్డం మంకయ్య,తమ్మడి అంజయ్య,సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడు? రెండు వారాల్లో చెప్పండి

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో రెండు వారాల్లోగా స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ఆదేశించింది. ఈ అంశంపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం కలిసి చర్చించుకుని ఒక నిర్ణయానికి రావాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# బీసీలకు 42% రిజర్వేషన్ల అమలులో బీజేపీ మోసపూరిత ధోరణి : సిపిఎం





ఆలేరు, అక్టోబర్ 17 (నిజం చెపుతాం) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం మోసపూరిత ధోరణి ప్రదర్శిస్తోందని సిపిఎం నాయకులు విమర్శించారు.బీసీలకు రిజర్వేషన్ల కోసం నేడు జరిగే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున ఆలేరు పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ వద్ద బీజేపీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ఏ.ఇక్బాల్,మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు పంపినప్పటికీ,గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతికి పంపకపోవడం ప్రజాస్వామ్యంపై మోసం అని పేర్కొన్నారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం మరియు ఆర్.ఎస్.ఎస్ మనువాద ఆలోచనలతో బీసీలను మోసం చేస్తోందని వారు ఆరోపించారు.రాష్ట్రంలో బీసీల జనాభా 42%–%50% ఉన్నా,రిజర్వేషన్లు కేవలం పేరుకే ఉన్నాయనీ,మరోవైపు 7% ఉన్న అగ్రకులాలకు 10% రిజర్వేషన్లు ఇవ్వడం బీసీలపై అన్యాయం అని వారు విమర్శించారు.గవర్నర్ వద్ద బిల్లును నిలిపివేసిన బీజేపీ రేపు బంద్‌కు మద్దతు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు.బీజేపీలో ఉన్న బీసీ నాయకులు మనువాద బీజేపీ నాయకత్వానికి వ్యతిరేకంగా తిరగబడాలి అని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు,జూకంటి పౌలు,సూదగాని సత్యరాజయ్య,పిక్క గణేష్,చేన్న రాజేష్,కాసుల నరేష్,బొమ్మకంటి లక్ష్మీనారాయణ,వడ్డేమాన్ విప్లవ్,గ్యార అశోక్,గ్యార భాస్కర్,మోరిగాడి లక్ష్మణ్,ఘనగాని మల్లేష్,చూడబోయిన యాదగిరి,చెక్క పరశు రాములు,ఎండి.ఖలీల్,బర్ల సిద్ధులు,ఘనగాని రాజు,ఎర్ర రాజు,మోరిగాడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు వేయించిన పర్ణిక రెడ్డి ఎమ్మెల్యే..

### - గ్రామ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్



మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 17 (నిజం చెపుతాం)నారాయణపేట పట్టణ కేంద్రంలో గ్రామ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్ చొరవతో ఐదు లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి. ఆర్ అండ్ బి వాళ్లు రెండు రోజుల్లో రోడ్డు మరమత్తులు కంప్లీట్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారం రోజుల క్రితం వర్షాల కారణంగా మొత్తం గుంతలు రోడ్డు మొత్తం చెల్లాచెదుర అయింది రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారింది రోడ్లు. ఈ గుంతలు పడ్డ రోడ్ల వలన ప్రజలకు మరియు స్కూల్ పిల్లలకు మరియు రైతులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. త్వరగా ఈ పనులు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.కావున సహకరించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారికి మరియు ఆర్ అండ్ బి అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు.

# రెవిన్యూ డివిజనల్ ఆఫీస్‌లో లీగల్ సర్వీసెస్ క్లినిక్






### - శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, రెవిన్యూ డివిజనల్ ఆఫీసులో శ్రీమతి వి. రజని సీనియర్ సివిల్ జడ్జ్ లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను ప్రారంభించారు నాల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్) స్కీమ్ 2016 లో ప్రకారం ప్రతి ట్రిబునల్స్ లో లీగల్ సర్వీసెస్ క్లినిక్స్ ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్స్ కి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించాలని తెలిపారు. మరియు తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 ప్రకారం తల్లిదండ్రులను నిరాశ్రయులను చేసిన పిల్లల నుండి సంరక్షణ పొందడానికి లీగల్ సర్వీసెస్ క్లినిక్ లో ఉన్న పారా లీగల్ వాలంటీర్ రాజేంద్ర కుమార్ సహాయంతో సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని పేదరిక నిర్మూలన కొరకు ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు ఆర్డిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేద్దాం

### - మండ్ల దేవన్న నాయుడు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)రాష్ట్ర 42% బిసి రిజర్వేషన్ పై నిర్వహించే బంద్ లో అందరూ వాల్మీకి బోయలు పాల్గొనాలని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు పిలుపునిచ్చారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్లను 50%శాతానికి పరిమితం చేసి బీసీ కోటను తగ్గించింది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సైంటిఫిక్ సర్వే లెక్కల ప్రకారం 42% కల్పించి బిల్లును ఆమోదించి పంపిన కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం లేదు అందుకే రిజర్వేషన్లను పెంపు కోర్టులో నిలిచిపోతుంది బిజెపి నైజం బయటపడింది వారిప్పుడు ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మరు బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని దేవన్న నాయుడు చెప్పుకొచ్చారు



# డాక్టరేట్ పొందిన ఏబీవీపీ స్కాలర్‌ను అభినందించిన డి.నారాయణ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పానగల్ మండలం దావూద్ ఖాన్ పల్లి కి చెందిన కొంకల గట్టయ్య నాయుడు గారు కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయం వారిచే డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ డా. కొంకల గట్టయ్య నాయుడు బాల్యం నుంచి స్వయంసేవక్ గా ఉంటూ విద్యార్థి దశలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి పట్టణ అధ్యక్షునిగా వనపర్తి బడ్డన బాగ్ ప్రముఖ్ గా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేసి తదానంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పొందడంతో వివిధ క్షేత్రాల బాధ్యులు అభినందించడం జరిగిందని.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు పెద్దమందడి మండల అధ్యక్షులు ముప్పూరు చెన్నయ్య వనపర్తి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆగపాగ్ చాణక్య తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

**- బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)వెనుకబడిన తరగతులకు 42% రిజర్వేషన్ల కోసం రేపు బీసీ జేఏసీ నిర్వహించనున్న బంద్‌ను బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం బంద్ విజయవంతం చేయాలని బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ పిలుపునిచ్చారు. మాట్లాడుతూ, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య బంద్‌కు పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలును అగ్రవర్ణాలు అడ్డుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. పోరాటం విజయవంతం అయ్యే వరకు తాము మద్దతుగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్ అండ్ బి రోడ్లకు మహర్దశ

**- రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం**

**- రూ. 80 కోట్లు మంజూరు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కిరోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల పునరుద్ధరణకు రూ 80 కోట్ల నిధులు మంజూరనట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.10వేల కోట్ల రూపాయలతో 6000 కిలోమీటర్ల మేర రోడ్ల పునరుద్ధరణకు గురువారం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారుఇందులో భాగంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వనపర్తి నుంచి గోపాల్పేట ,బుద్ధారం గండి వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.51 కోట్ల 54 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.అదేవిధంగా వనపర్తి నుంచి ఆత్మకూరు రోడ్డు వనపర్తి టు రాజపేట వరకు రూ.12 కోట్ల 82 లక్షలు.వనపర్తి నుంచి బుద్ధారం రోడ్డు చిట్యాల మీదుగా 14 కోట్ల 68 లక్షలు నిధులు మంజరాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు

# పోలీసుల తీరు చట్ట విరుద్ధం

**- ఖండించిన పాత్రికేయులు**



యు.కొత్తపల్లి (నిజం రిపోర్టర్) అక్టోబర్ 17సాక్షి ప్రధాన కార్యాలయం హైదరాబాదులో నూ, నెల్లూరులోనూ జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ కొత్తపల్లి మండల విలేఖరులు శుక్రవారం ఉదయం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. మండల విలేఖరులు ఎంవీవీ రమణ (సాక్షి) ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఎరులే పారుతోందని సాక్షిలో వచ్చిన వార్త పట్ల కక్ష సాధింపు చర్యలలో భాగంగా దాడులు చేయడం అసమర్థత తనానికి నిదర్శనం. ఇటువంటి వార్తలు వచ్చినప్పుడు తమ నిజాయితీని కాపాడుకునే విధంగా ప్రయత్నాలు చేయాల తప్ప ఇటువంటి దాడుల వల్ల ప్రజలలో చులకన అవడమే.భారత రాజ్యాంగంలో నాలుగవ స్తంభమైన మీడియాను అన్ని రంగాల వారు గౌరవించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కులు కాపాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విలేఖరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాక్షిపై దాడికి వ్యతిరేకంగా జర్నలిస్టుల ధర్నా



కాకినాడ, అక్టోబర్ 17 (నిజం ప్రతినిధి): హైదరాబాద్ సాక్షి ప్రధాన కార్యాలయంపైన, నెల్లూరులోనూ జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ కాకినాడ నగర జర్నలిస్టులు శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సాక్షిపై జరిగిన దాడులపై పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యం ఏరులై పారుతోందని సాక్షి పేపరులో వచ్చిన వార్త పట్ల ప్రభుత్వం ఆగ్రహంతో ఇటువంటి దాడులు చేయిస్తుందని నగర జర్నలిస్టులు దుయ్యబట్టారు. ఇటువంటి వార్తలు వచ్చినప్పుడు ప్రభుత్వం తమ నిజాయితీని కాపాడుకునే విధంగా ప్రయత్నాలు చేయాలే గానీ ఈ దాడుల వల్ల ప్రజలలో కూటమి ప్రభుత్వం మరింత చులకన అయిపోతుందని వారు తెలిపారు. భారత రాజ్యాంగంలో నాలుగవ స్తంభమైన మీడియాను అన్ని రంగాల వారు గౌరవించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కులు కాపాడాలని ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షికి చెందిన వారితో పాటు నగర జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేద వర్గాలకు వరం లాంటిది





**- రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించటం వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరు తుందని ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు.శుక్రవారం కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం సంచలన మైనదని అభినందించారు.జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రధానంగా పేదవారికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు.అంతే కాకుండా వ్యవసాయ రంగంలో రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతుందని,ట్రాక్టర్ వంటి వాహనాలపై జీఎస్టీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని,అవి తగ్గింపు ధరలకు దొరుకు తాయని అన్నారు.అలాగే నిత్యవసర వస్తువులు ధరలతో పాటు,గృహోపకరణాల వస్తువులు ధరలు చాలా వరకు తగ్గుతాయని తెలిపారు.ముఖ్యంగా భీమారంగానికి జీఎస్టీ పూర్తిగా తొలగించటం హర్షణీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పంతం గజేంద్ర,టిడిపి నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్,గోపీచంద్,పీ.వీ.ఫణి కుమార్,క్రీడా ప్రాధికార సంస్థ కోచ్ ఝాన్సీరాణి,హిందూ కళాశాల పీజికల్ డైరెక్టర్ మోచర్ల చెన్నకేశవ,హాకీ అసోసియేషన్ సభ్యులు సన్నిధి నాగసాయి,హరికృష్ణ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.తొలుత స్థానిక జిల్లా కోర్టు సెంటర్ నుండి ఇండోర్ స్టేడియం వరకు జీఎస్టీ తగ్గింపు పై ర్యాలీ నిర్వహించారు.

# ఘనంగా జిల్లా స్థాయి సైన్స్ సెమినార్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అమలాపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. అక్టోబర్ 17..నిజం చెపుతాం న్యూస్..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో, జిల్లా విద్యాశాఖ అధికారి వారి మార్గదర్శకత్వంలో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ అమలాపురం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి, గుబ్బల సూర్యప్రకాశం, పి. రామలక్ష్మి, మూర్తి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బీర హనుమంతరావు, మరియు సెక్టోరియల్ ఆఫీసర్లు పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి 44 మంది విద్యార్థులు ఈ సెమినార్‌లో పాల్గొన్నారని తెలిపారు ఇటీవల మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు కూడా ఈ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందినట్లు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.క్వాంటం ఏజ్ బిగిన్స్ పోటెంటియల్స్ అండ్ ఛాలెంజస్ " అనే అంశంపై విద్యార్థులు తమ సైన్స్ పేపర్ ప్రెజెంటేషన్లను సృజనాత్మకంగా మరియు విజ్ఞానపరంగా ప్రదర్శించారని తెలిపారు.న్యాయనిర్ణేతలుగాఏ.వి.ఎన్. నరసింహారావు, ఉప్పలపాటి మాచిరాజు,పి.వి. బ్రహ్మానందం,వరద శ్రీనివాసు,ఎన్.బాబులు,సీతారామలక్ష్మి,నరసింహారావు,శెట్టిపల్లి మాధురివ్యవహరించినట్లు ఆయన పేర్కొన్నారు.పోటీలలో అయినవిల్లి మండలం జగన్నాధపురం విద్యార్థిని ప్రథమ స్థానం, ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారని, విజేతలు రాష్ట్ర స్థాయిలో జిల్లా తరఫున పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ జై కన్వెన్షన్ హాల్, లైవ్లో కాలేజీ నందు నిర్వహించబడుతుందని కార్యక్రమాన్ని సమన్వయం చేసిన జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం తెలిపారు. అనంతరం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ...విద్యార్థుల్లో సైన్స్ ఆవిష్కరణ దృక్పథం పెంపొందించడానికి ఇలాంటి సెమినార్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభ రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిధ్వనిస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

# రంగరాయ మెడికల్ కాలేజ్‌లో యతేచ్ఛగా చెట్ల నరికివేత

**- చోద్యం చూస్తున్న జిల్లా యంత్రాంగం**

**- పర్యావరణ వేత్తల ఆందోళన**



నిజం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా): జిల్లా కేంద్ర బిందువైన కాకినాడ ఈమధ్య వివాదాలకు, విమర్శలకు కొలువుగా మారింది. ఉన్నతంగా డాక్టర్ లను తీర్చిదిద్దవలసిన రంగరాయ మెడికల్ కాలేజ్ ఆవరణలో చెట్లను నరికి వేయడంతో పలు విమర్శలకు నెలవైంది.ఎంతో చరిత్ర కలిగిన ఈ కాలేజీ కు ఇప్పటి వరకు చరిత్ర లో ఎన్నో రికార్డులు సంతరించుకుంది. ఈ మధ్యకాలంలో పూర్వం చరిత్ర కంటే మరింత చరిత్రలో వివాదాలకు అక్రమాలకు రికార్డు సృష్టించిన సందర్భాలు ఎన్నో ఉన్నట్లే చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు పర్యావరణ వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో అత్యంత పారదర్శక మెడికల్ కాలేజీగా ప్రసిద్ధి గాంచిన మెడికల్ విద్యార్థులకు ఉత్తమ చదువును అందిస్తున్న అవరణలో చెట్లను నరకడం చోద్యం అని పలు విమర్శలు వెళువేత్తుతున్న ప్రముఖ స్థానిక నాయకులు అండదండలతో కార్పొరేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు స్థానికులు బహిరంగంగా పేర్కొన్నప్పటికి, అధికారులకు చీమ కుట్టినట్టు కూడా కాన రావట్లేదు, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రంగరాయ మెడికల్ కాలేజీ అవరణ లో జరుగుతున్న పరిణామాలు గమనించి, చెట్ల నరికివేతను అరికట్టి పర్యావరనాన్ని కాపాడాలని పలువురు పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.ఈ కాలేజ్ ఆవరణలో మహా వృక్షాలను నరికి వేయడంపై పలు విమర్శలు వినిపిస్తున్నా కుంటి సాకులు నెపంతో ఈ వృక్షాలను తొలగించి అధిక సొమ్ముకు అమ్ముకున్నట్లు విశ్వాసనీయ సమాచారం.దీనిపై అధికారులు స్పందించి చెట్లు నరకడం ఆ చెట్లు ఎవరికి అమ్మినట్లు ఎందుకు అమ్మినట్లు పూర్తి విచారణ చేపట్టాలని కాకినాడ ప్రజలు కోరుకుంటున్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాలో ప్రపంచ మామోగ్రఫీ డే




కాకినాడ, అక్టోబర్ 17 (నిజం ప్రతినిధి):
స్థానిక సాయి భార్గవ స్కానింగ్ సెంటర్ లో
కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ మామోగ్రఫీ
డే
సందర్భం గా మహిళల కు డాక్టర్ భాస్కర్ చే
రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన కార్యక్రమం
నిర్వహించారు.
కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల
సత్యనారాయణ మాట్లాడుతూ
" రొమ్ము క్యాన్సర్ ముందస్తు గుర్తింపులో
మామోగ్రఫీ యొక్క ప్రాముఖ్యత గురించి
అవగాహన కల్పించడానికి అంకితం చేయబడిన రోజు అని,
ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో వచ్చే మూడవ శుక్రవారం నాడు
దీనిని పాటిస్తారని,
అక్టోబర్‌ను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం గా జరుపుకుంటారని
తెలిపారు.
డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ
"మామోగ్రఫీ అనేది రొమ్ము యొక్క ఎక్స్-రే పరీక్ష అని,
రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి
ఇది అత్యంత ప్రభావవంతమైన సాధనమని,
ఈ పరీక్ష ద్వారా, రొమ్ములో వచ్చే చిన్న గడ్డలు
లేదా అసాధారణ మార్పులను లక్షణాలు
కనిపించకముందే గుర్తించవచ్చని,
రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే,
చికిత్స సులభం అవుతుంది మరియు పూర్తిగా
నయమయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉ
ంటాయని ,
మామోగ్రఫీ ద్వారా క్యాన్సర్‌ను త్వరగా
గుర్తించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని
అన్నారు. 30 సంవత్సరాలు దాటిన మహిళలు
ప్రతి సంవత్సరం మామోగ్రామ్ తప్పనిసరిగా చేయించుకోవాలని,
55 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు మహిళలు,ప్రతి
సంవత్సరం లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి చేయించుకోవచ్చని
తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు,భాను, మహిళలు
పాల్గొన్నారు.

# నేటి బంద్‌ను జయప్రదం చేయాలీ...

**- జె పి సి నాయకులు**



శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజన్వేషన్ లు అమలు చేయాలని కోరుతూ శనివారం నాడు తలపెట్టిన రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ శేరిలింగంపల్లి జెఎసి నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల వాటా దక్కే వరకు పోరాడుతామని, అడ్డుకోవాలని చూస్తున్న వారి ఆటలు కొనసాగనివ్వమని హెచ్చరించారు. నేడు నిర్వహించే బంద్ లో బిసి లందరు స్వచ్ఛందంగా పాల్గొని తమ సత్తా చూపుదామని పిలుపునిచ్చారు.శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్, బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షుడు మోదల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, బిసి యువజన సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ సగర యువజన సంఘం అధ్యక్షుడు సీతారామ్ సగర, జేఏసీ నాయకులు రవీందర్ గౌడ్, సగర సంఘం జగద్గిరిగుట్ట అధ్యక్షుడు రామక్రిష్ణ సగర, చెన్నం రాజు ముదిరాజ్, అడ్వకేట్ రమేష్ యాదవ్, నర్సింలు ముదిరాజ్, జితేందర్, రవీందర్ గౌడ్, నర్సింగ్ ముదిరాజ్, క్రిష్ణ బండి రామక్రిష్ణ గౌడ్, శ%శీ%కరి ముదిరాజ్, తిరుమలేశ్, రమేష్,సంగమ్మ, విజయ లక్ష్మీ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న బంద్

బీసీ రిజర్వేషన్ బిల్లునుకేంద్రప్రభుత్వం అడ్డుకుంటోందని భట్టి విక్రమార్క ఆరోపించారు. బీజేపీ నైజం ఏంటో దేశప్రజలకు తెలిసిందన్నారు. బీసీ రిజర్వేషన్లపై కలిసేందుకు ప్రదాని నరేంద్ర మోదీ సమయం కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేశామని గుర్తుచేశారు. బీజేపీ వల్లే బీసీలకు అన్యాయం జరుగుతోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడం వల్ల న్యాయస్థానాల్లో నిలిచిపోతుందన్నారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ ఎందుకు అడ్డుకుంటోంది? అని ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

# భారీ జన సందోహం మధ్య కోలాహలంగా నామినేషన్ దాఖలు చేసిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్






సోమాజిగూడ, అక్టోబర్ 17(నిజం చెప్తాం): తెలంగాణ సంప్రదాయ పండగలైన బతుకమ్మ, బోనాల సందడి, మహిళల కళాకారుల నృత్యాలు మరియు కోయ జాతుల డ్రమ్స్... కార్యకర్తల కోలాహలంతో భారీ జనసందోహం మధ్య శుక్రవారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. మొదట యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ నుంచి శ్రీనగర్ కాలనీ మీదుగా భారీ ఊరేగింపుగా... షేక్ పేట్ తాసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సాయిరాంకు రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు.ఆయనతో పాటు సీనియర్ నేత వి.హనుమంత రావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా ఉన్నారు. అంతకు ముందు నిర్వహించిన భారీ ర్యాలీలో మాజీ ఎంపీ అజహరుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్, కార్పొరేటర్లు సి.ఎన్ రెడ్డి, సంగీత యాదవ్ తదితరులు పాల్గొన్నారు, చివర్లో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వచ్చి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించడం కొసమెరుపు.

# రిజర్వేషన్ మా వాటా తేల్చండి: తెలంగాణ ఎంబిసి సంక్షేమ సంఘం

సోమాజిగూడ, అక్టోబర్ 17(నిజం చెప్తాం): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బిసిలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లలో మైనారిటి వెనకబడిన కులాల వాటా తేల్చలని మైనారిటీ వెనకబడిన కులాల (ఎం బి సి) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణకు గురై, రిజర్వేషన్ ఫలితాలు అందుకోలేని స్థితిలో మైనారిటీ వెనకబడిన కులాలు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం అమలు చెయ్యాలని చూస్తున్న 42శాతం రిజర్వేషన్లలో ఎంబిసిల జనాభా నిష్పతి ప్రకారం మేమెంతో– మాకంత వాటా కేటాయించాలి అని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎం బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోగికార్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బిసి రిజర్వేషన్లలో పార్టీ పరంగా మా ఎం బి సి ల కు ఎంత శాతం కేటాయిస్తారో స్పష్టం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఎం బి సి నేతలు కోరారు. బి సి లలో కొన్ని కులాలు మాత్రమే రిజర్వేషన్ ఫలితాలు అందుకుని కొంత మెరుగైన స్థితి లో ఉన్నాయని, ఆర్థిక,సామాజి అత్యధిక జనాభా కలిగిన, అత్యల్ప కులాల మైన మా ఎంబిసి లు




ఆర్థిక, సామాజిక రాజకీయ రంగాలలో అణిచివేతకు, నిర్లక్ష్యానికి, నిరాదరణ కు గురై ఉన్న నేపథ్యంలో జనాభా నిష్పత్తి ప్రకారం మేమెంతో మాకంత వాటా అనే ఈ డిమాండ్ పట్ల మీ వైఖరి తెలియచేయాలని తెలంగాణా %ాఅస్త్రఅటఅఝఅఎవ% అధికార, ప్రతిపక్షాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. 42 శాతం రిజర్వేషన్ ల అంశాన్ని తొమ్మిదివ షెడ్యూల్ లో చేర్చి చట్టభద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీ జరిగే బంద్ కు తమ మద్దతు తెలియాజేశారు. ఈ సమావేశంలో సత్యం జాతీయ అధ్యక్షులు, చింత స్వామి, మోహన్ బైరాగి, గురుచరణ్, జి. జే రాజా, సురేష్, సుమిత్ర, నగేష్, పావని తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ నిర్మాణ పనుల పరిశీలన.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో సరి అయిన పద్ధతిలో చేపట్టాలని పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని, నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,



జగన్మోహన్ రెడ్డి, క్రాంతి కిరణ్, నాగరాజు, నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బందును విజయవంతం చేయండి

సోమాజిగూడ, అక్టోబర్ 17(నిజం చెప్తాం): బీసీల రిజర్వేషన్ల సాధనే ధ్యేయంగా నేడు నిర్వహించనున్న బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సాదికారిత సమితి చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా బీసీలు పలు రకాలుగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. గతంలో నుంచే బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని, ఇటీవల 42 శాతం రిజర్వేషన్లు వస్తుంటే దాని సైతం అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నేటి ధర్నాలో బీసీలోని 136 కులాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మున్నూరుకాపు సంఘం పటేల్ అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ మున్నూరుకాపులు బీసీలు కాదంటూ రెడ్డి జాగృతి అధ్యక్షుడు మాధవ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మున్నూరుకాపుల ప్రధాన వృత్తే వ్యవసాయమని, బ్రిటీష్ కాలం కంటే ముందు నుంచే బీసీలుగా చెలామణి అవుతున్నారన్నారు. సోషల్ మీడియా, టీవీ చానెళ్లలో మాధవ రెడ్డి నోటికొచ్చినట్లు వ్యాఖ్యానించడం మానుకోవాలన్నారు. మున్నూరుకాపుల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని, మరో సారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖను కావాలనే అగ్రవర్ణాలు టార్గెట్ చేస్తున్నామని, ఆమెకు అండగా నిలుస్తామన్నారు. బీసీ బంద్కు మద్దతు ప్రకటించిన పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం పటేల్ నగర అధ్యక్షుడు ఆర్వీ మహేందర్, గురురాజు, తోట శ్రవణ్, నిరంజన్ పటేల్, అంజలి యాదవ్ పాల్గొన్నారు.



# మహా అన్నదాన కార్యక్రమం...

కల్లూరు అక్టోబర్ 17 (నిజం న్యూస్) కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పెద్ద చెరువు ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమం కమిటీ అధ్యక్షులు లక్కినేని నరసింహారావు, వలసాల మోహన్ రావు, పొట్రు కృష్ణయ్య, వలసాల నరేందర్, రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ భాగం నీరిజా ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, ఎమ్ఆర్ఓ ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శివకుమార్ నాయక్, పంతులు నాయక్ , పొన్నూరు వెంకటేశ్వరరావు సాంబ తోట సుబ్బారావు కాంగ్రెస్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని

**- ఎమ్మార్పీఎస్ డిమాండ్.**

పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 17 ( నిజం చెపుతాం న్యూస్ ) పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం17–10–2025 న నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు. మాదాసు వెంకన్న మాదిగ అధ్యక్షతన నేలకొండపల్లి ఎమ్మార్వో కార్యాలయ ముందు జరిగిన మహా ధర్నా కార్యక్రమనికిఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, విహెచ్ఎస్ మరియు అనుబంధ సంఘాల ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందగట్ల. విజయ్ మాదిగ మరియు పీహెచ్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ బి ఆర్ గవాయి పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తూ ఈ దాడిని ఖండిస్తూ 79 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఎంతోమంది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా ఉన్నారు వారి ఎవరి మీద జరగని దాడి గవాయి మీద జరగటం ముమ్మాటికి గవాయి దళితులు కావటం వలనే ఈ దాడి జరిగిందని సిజెఐ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రిజర్వేషన్ ప్రకారం పదవి చేపట్టలేదని ఉన్నతమైన విద్యాభ్యాసం చేయటం వలన జ్ఞానం వల్లనే ఉన్నతమైన విద్యావంతులు కావడం వలనే భారత రాజ్యాంగం పట్ల అపారమైన మేధస్సు కలిగి ఉండటం వలననే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారని భారతదేశ ప్రథమ పౌరునిగా ప్రమాణ స్వీకారం చేయాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారిసమక్షంలోనే ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది అలాంటి వ్యక్తిపై బూటుతో దాడి చేయడం అంటే భారత రాజ్యాంగం పైన దాడి చేసినట్లు సనాతన ధర్మం పేరుతో ఇలాంటి పాశవికమైన



అనాగరిక చర్యకు పాల్పడిన వ్యక్తిపై సీనియర్ జడ్జిలతో విచారణ జరిపించలని ప్రభుత్వం సుమోటో కేసుగా తీసుకొని అతనిపై కఠినమైన చర్య తీసుకుని శిక్షించాలని వారికి విధించే శిక్ష భవిష్యత్తులో ఇలాంటి సంఘటనల వెనక ఉన్న వారిని ఈ దాడికి కారకులైన వారిని కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావతం కాకుడ సుప్రీంకోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్, విహెచ్పిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కట్టెకోల వెంకటేశ్వర గౌడ్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ,పొట్ట పెంజర బాలస్వామి మాదిగ,తోళ్ల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రాయబారపు గురవయ్య మాదిగ,పులిపాటి ప్రకాష్ సమాచారకు చట్టం జిల్లా ఇంచార్జ్ కట్టెకోల నరసయ్య గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ మారేపల్లి రాందాస్ మాదిగ,తోళ్ల వీరస్వామి మాదిగ, కుక్కల సుధాకర్, శ్రీకాంత్, సిసింద్రీ, చారి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాయపట్నం గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..

**- ఆర్ అండ్ బి రోడ్డు విరువైపులా చెత్తాచెదారం.. మురుగనీరుతో ప్రబలుతున్న వ్యాధులు**
**- బడి పరిసర ప్రాంతంలో డ్రైనేజీల్లో నిలువున్న మురుగునీరు కనీసం బ్లీచింగ్ కూడా చల్లించని కార్యదర్శి**
**- మండల స్థాయి అధికారులైన విన్నపాలు వినాలి అంటూ విన్నవించుకుంటున్న గ్రామస్తులు..**

మధిర అక్టోబర్ 17 నిజం చెపుతాం మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు తెలియజేసినప్పటికీ కార్యదర్శి స్పందించడం లేదని ఉన్నతల అధికారులైన స్పందించి సీజనల్ వ్యాధుల భారీ నుండి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు. రాయపట్నం గ్రామ సెక్రటరీ కి ఎస్సీ కాలనీ గ్రామ ప్రజల విన్నపం నందిగామ రోడ్లో గల ఈ చెత్త చెదారం రోడ్డుపైకి వచ్చి ఉన్నది దీనివల్ల వర్షం పడినప్పుడు గాని



గాలిదుమ్ము వచ్చినప్పుడు ఈ చెత్తాచెదారం మొత్తం ఇళ్లల్లోకి వస్తున్నాయి కావున ఈ సమస్యకు పరిష్కారం చూపించగలరు అన్ని ఎస్సీ కాలనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.బ్లీచింగ్ కూడా చల్లించగలరు వర్షాలు తరువాత ఒక్కసారి కూడా బ్లీచింగ్ చల్లించలేదు విషజ్వరాలు తో పెద్ద వారు పిల్లలు ఇబ్బంది పడుతున్నారు అన్ని మీకు అంతకుముందు కూడా ఒక్కసారి తెలియజేశారు.

# బీసీ బందుకు అన్ని పార్టీల మద్దతు

**- బిసి జేఏసీ కన్వీనర్ ధూళిపాల శ్రీనివాసరావు**

హుజూర్ నగర్ అక్టోబర్ 18 నిజం చెపుతాం న్యూస్ మద్దతు తెలియజేసిన అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు కార్మిక సంఘాలుహుజూర్నగర్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ అధ్యక్షతన 18– 10–25 అనగా రేపు తెలంగాణ రాష్ట్ర బీసీ రిజర్వేషన్ బీసీ రిజర్వేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆదేశాల ప్రకారం హుజూర్నగర్ లో గల సిపిఐ పార్టీ ఆఫీసు నందు వివిధ రాజకీయ పార్టీల కుల సంఘాల ఆధ్వర్యంలో రిజర్వేషన్ల గురించి రేపు తలపెట్టిన బంధు విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని పార్టీల కుల సంఘాల కార్మిక సంఘాల ప్రముఖులు పాల్గొని మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజకీయ ఉద్యోగ అవకాశాలలో అవకాశం కల్పించాలని అందుకు కావాల్సిన చట్ట సవరణ చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ విషయాన్ని చేర్చి కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని రిజర్వేషన్ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వంతో న్యాయస్థానంలో వాదన వినిపించి రిజర్వేషన్లు పొందే లాగా చేయాలని అందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సహకరించకపోతే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి రిజర్వేషన్లు పొందేలాగా కృషి చేద్దామని అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు తెలియజేస్తూ శనివారం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, అజీజ్ పాషా, యాదవ సంఘం నుండి జక్కుల మల్లయ్య, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లావుల రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కంబాల శ్రీను, ఎల్లవుల రమేష్, సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ . మేళ్లచెరువు ప్రధాన కార్యదర్శి సైదులు, బిజెపి నుండి ఓబీసీ సెల్ నియోజకవర్గ నాయకులు జెనిగల శ్రీనివాస్ గౌడ్, పట్టణ



అధ్యక్షులుకొండ హరీష్ గౌడ్ పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు ప్రధాన కార్యదర్శి గంజి శివ , బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎరగాని గురుస్వామి గౌడ్, మర్రిగూడెం గ్రామ అధ్యక్షులు కడియాల అశోక్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి రావినూతల ఇందిరా ,మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు , కల్లుగీత సంఘం అధ్యక్షులు వల్లబ్దాసు కృష్ణ, జై గౌడ సంఘం నుండి కేశగాని నాగేశ్వరరావు, న్యాయవాది జక్కుల వీరయ్య యాదవ్ విశ్వబ్రాహ్మణ సంఘం నుండి చేపూరినరసింహ చారి, కొత్తూరు బ్రహ్మచారి ,రజక సంఘం నుండి కె. లక్ష్మయ్య కోటయ్య, దుగ్గివర్మ ,చిక్కుల లింగయ్య లంబాడి హక్కుల పోరాట సమితి నుండి నగేష్ రాథోడ్,అడ్వకేట్ బాలాజీ నాయక్, అజ్మీర నాగరాజ్ ఎమ్మార్పీఎస్ నుండి ఒగ్గు విశాఖ మాల మహానాడు నుండి కోలపూడి యోహాన్ ఐ ఎన్ టి ఎస్ నుంచి ఎరగని గురవయ్య గౌడ్. రామరాజు, రామ్మూర్తి, మరియు వివిధ సంఘాల నాయకులు కొరివిరయ్య బీసీ సంక్షేమ సంఘం నాయకులు వేముల అఖిల్, కంబాల సీతమ్మ కర్నే కృష్ణ సుమన్ , బండి నాగేశ్వరరావు, సమ్మెట సుబ్బరాజు , కొండ లక్ష్మయ్య కాసారపు సతీష్ ముత్యం నాగలక్ష్మి దొంతగాని సత్యనారాయణ సంగిశెట్టి వెంకటేశ్వర్లు సురభి వాని కంచర్ల కుంట్ల లలిత వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత బోనస్కి దిక్కులేదు మరి కొత్తదా

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 17 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఒక సాధారణ రైతులు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సెంటర్లో ప్రారంభిస్తూ సన్న రకాల కి ప్రభుత్వం మద్దతు ధరలతో పాటు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తా అంటుంది కానీ యాసంగి సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్ కి తీసుకొచ్చి ఇస్తే ఇంతవరకు ఇస్తానన్న బోనస్ డబ్బులు రైతులు ఖాతాలో జమ కాలేదని రైతులు వాపోతున్నారు మళ్లీ ఇప్పుడు కొత్తగా ధాన్యం కేంద్రాలు ఓపెన్ చేస్తూ రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా ఇస్తామని చెబుతున్నారు యాసంగి సీజన్లులో బోనస్ రైతులు ఖాతాలో జమ చేస్తే మళ్లీ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంనికి సన్న రకాల ధాన్యం వేస్తారు అలా చేయని పక్షంలో రైతులు వేయాలన్న వద్దా అని ఆలోచిస్తున్నారు మిల్లర్లు కింటాకు 2400 ఇస్తుంటే వాళ్ళు తరువు తీస్తున్నారని ఐకేపీ కేంద్రం నమ్ముకుంటే ప్రభుత్వం ఇస్తాను అన్న బోనస్ ఇవ్వకుండా రైతులు ఇబ్బంది పెడుతున్నారు కావున ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే యాసింగి సీజన్లు వేసిన సన్న రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని వేపల సింగారం రైతులు కోరుతున్నారు

# క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు

గరిడేపల్లి అక్టోబర్ 17 (నిజం చెపుతాం) శుక్రవారం రోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు ను ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. జ్వరము, రెండు వారాల నుంచి దగ్గు, మరియు తేమడ లో రక్తం పడటం, బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్ అంజయ్య, సెక్రటరీ, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు కోటేశ్వరి, ఉమా సైదమ్మ, అంజమ్మ



గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేపల సింగారంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 16 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం వేపల సింగారం లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు అయ్యప్ప పడిపూజ కార్యక్రమం గురుస్వామి సోమవరపు వెంకట బ్రహ్మ చారి సీనియర్ స్వాములు జానపాటి అచ్చయ్య పగిళ్ల రామ్మూర్తి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం నర్సింగ్ శంకర్ ఈశ్వరమ్మ దంపతులు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్వామివారికి కుంకుమ పూజ అభిషేకాలు పంచామృతములు గంధము చందన ఆకు పూజ పూలమాల అష్టోత్తరములు మరియు ఆడి వెలిగించడం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కదిర వెంకటరెడ్డి మూలగంటి సుధాకర్ రెడ్డి స్వామి చడపంగు వెంకటేశ్వర్ల స్వామి బలుపునూరి కోటిరెడ్డి స్వామి ఉప్పునూరి లచ్చిరెడ్డి స్వామి జానపాటి



వీరబాబు స్వామి నంది రెడ్డి సిసింద్రీ రెడ్డిస్వామి కర్ణ వెంకటరెడ్డి స్వామి పబ్బు ఉపేందర్ స్వామి శ్రీకాంత్ రెడ్డి స్వామి నర్సింగ్ శంకర్ స్వామి గుండు కిరణ్ స్వామి పాల్వాయి రాజు స్వామి మణికంఠ స్వాములు కన్నెస్వాములు గురు స్వాములు భక్తులు ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు

# మెగా ఉద్యోగ మేళా నిర్వహణ ప్రాంగణం నిపరిశీలించిన ఎస్పీ నర్సింహ

హుజూర్ నగర్ అక్టోబర్ 17 నిజం చెప్పుతాం న్యూస్ ఈనెల 25వ తేదీన హుజూర్నగర్ పట్టణంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నెషనల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ప్రాంగణాన్ని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మరియు చుట్టుపక్కల జిల్లాల నుండి 20వేల వరకు అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నమని జిల్లా ఎస్పీ తెలిపారు, సింగరేణి క్యాలరీస్, రాష్ట్ర డిజిటల్ ఎంప్లాయ్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో 150 కంపెనీలు ఈ ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నందున పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ఉద్యోగమేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిరుద్యోగులు ఉద్యోగాలు పొందాలి. ప్రతి అవకాశాన్ని విజయాలుగా మలుచుకోవడం మన సామర్థ్యం పై



ఆధారపడి ఉంటుంది. అవకాశాలు చేజార్చుకోవద్దు. ఉద్యోగాలు ఇస్తామంటే ఎవ్వరికీ డబ్బులు చెల్లించవద్దు అని ఎస్పి అన్నారుఎస్పీ వెంట స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్సై మోహన్ బాబు, ఉద్యోగమేల నిర్వహణ ఏర్పాట్లు చూస్తున్న వారు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ పాలకవర్గం రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ అధ్యక్షతన సమావేశం

హుజూర్ నగర్ అక్టోబర్ 17 నిజం చెప్పుతా న్యూస్ సమావేశంలోజరిగింది అందులో మట్టంపల్లి మండలంలో సంత ఏర్పాటు చేయాలని మార్కెట్లో రైతులకు అవసరమైన గోదాంలు సి సి రోడ్లు విద్యుదీకరణ త్వరగా అందుబాటులో తీసుకురావాలని ఏకగ్రీవంగా పాలకవర్గం నిర్ణయించింది అలాగే చింతలపాలెం మండలంలో సిసిఎస్ పత్తి కొనుగోలు కేంద్రం కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలియజేసింది రైతుల కూడా దళారులు కు అమ్ముకోకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు అమ్ముకోవాలని సూచించింది మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలకు సుమారు 50 మందికి దుస్తులను అందజేయడం జరిగింది ఈ సీజన్లో రైతులు ఇబ్బంది పడకుండా డ్రైయర్ను మార్కెట్లోకి అందుబాటులో తీసుకురావడం జరిగింది. దీనికి కొంత రుసుము చెల్లించి రైతుల ఉపయోగించుకోవచ్చు అని తెలియజేసింది ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ మరియు సభ్యులు



నాగుల మీరా లచ్చిమల్ల నాగేశ్వరరావు రాయ సెల్ వెంకటరెడ్డి జానకి రాములు మోదాల వెంకన్న పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య శ్రీనివాసరావు వెంకట్ నారాయణ సెక్రెటరీ సంతోష్ కుమార్ మరియు నవీన్ సిబ్బంది పాల్గొన్నారు

# బహుళ ఏకాదశి సందర్భంగా ఘనంగా గోపూజ కార్యక్రమం

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 17 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం బూరగడ్డ గ్రామములో వేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రంలో ఈరోజు గోపూజ కార్యక్రమం అనంతరం 36వ సహస్రనామ పల పుష్పార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం చేయించిన వారు యరగాని రామస్వామి గౌడ్ ధర్మపత్ని మల్లమ్మ దంపతులు కుమారులు కిరణ్ గౌడ్ ప్రియాంక అశోక్ దుర్గ భవాని తదనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది యరగాని మట్టపల్లి జ్ఞాపకార్థం వారి కుమారులు యరగాని వెంకటేశ్వర్లు నాగమణి యరగాని గురవయ్య అనసూయమ్మ యరగాని వీరస్వామి పుష్ప దంపతులు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమార్ ఆచార్యులు పి శ్రీనివాసచార్యులు ఎం రఘుమోహన్ ఆచార్యులు మరియు యరగాని గోపాలం కోలా కృష్ణ ప్రసాద్ సురభి సైదులు గడ్డం సత్యనారాయణ మూడుగల లింగయ్య గుర్రం వెంకన్న సిద్దల ప్రవీణ్ గుండు వెంకన్న చంద్రశేఖర్ రెడ్డి మరియు ముడం బై అనసూయమ్మ అరుణమ్మ యలమంచిమ్మ నాగమణి ప్రభావతి లక్ష్మి శాంతమ్మ రమాదేవి మరియు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్ జి శ్రీనివాస్ రెడ్డి వై రమేష్ వై ఉపేందర్ మరియు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు




# అచ్చంపేట గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్ 17కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేటలో శుక్రవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఎస్సై శివకుమార్ వివరాల ప్రకారం గ్రామంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి



చేశారు. జూదం ఆడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి నుంచి 2 మొబైల్ ఫోన్లతో పాటు రూ. 1,390 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. మరియు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అనంతరం మాట్లాడుతూ జూదం ఆడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డారు ఇప్పటికైనా తెలుసుకోండి చట్ట ప్రకారం జూదం ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్ 17కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష(డీసీసీ ప్రెసిడెంట్) ఎంపిక ప్రక్రియలో భాగంగా శుక్రవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో 'సంఘటన్ సృజన్ అభియాన్ ' సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశానికి విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ రాజ్ పాల్ ఖరోలాకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.."ఓట్ చోర్ – గద్దే చోడ్ " సిగ్నేచర్ క్యాంపెయిన్ :దేశంలో ఓట్ల చోరీ జరిగిందని, దొంగ ఓట్లతో గెలిచిన దేశ ప్రధాని మోడీ వెంటనే గద్దె దిగాలని రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా"ఓట్ చోర్ – గద్దే చోడ్ " సిగ్నేచర్ క్యాంపెయిన్ (సంతకాల సేకరణ) ఏర్పాటు చేసి కార్యకర్తలు, ప్రజల సంతకాలు సేకరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలు, మండల, బ్లాక్ స్థాయి అధ్యక్షుల అభీష్టం మేరకే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం జరుగుతుందని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని జిల్లా



అధ్యక్షులను ఎంపిక చేయడం శుభపరిణామన్నారు.. ఈ ప్రక్రియ ద్వారా పార్టీ కోసం కష్టపడే నిబద్ధత కలిగిన నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే వెసలుబాటు కలుగుతుందన్నారు.. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎంపిక చేసే అధ్యక్షుడికి మనమంతా సంపూర్ణంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.. కాంగ్రెస్ అధిష్టానం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా మనమంతా కలిసి పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

జన్నారం,అక్టోబర్ 17,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని తపాలపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసి పదవీ విరమణ పొందిన లగిశెట్టి మురళీధర్ ని ఆ పాఠశాలలో ఘనంగా సన్మానించారు.గ్రామంలోని శివాలయం గుడి నుండి ఎడ్లబండిపై మురళీధర్ దంపతులను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బండిని లాగుతూ పాఠశాల వరకు పూలు చల్లుతూ తీసుకువచ్చారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఆ దంపతులను శాలువతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు జ్ఞాపికలు ఇచ్చి ఆ ఉపాధ్యాయునితో అనుబంధాన్ని పంచుకున్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మేధా శక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని





అన్నారు.ఈ రోజులలో ఇలాంటి సన్మానం చేయడం అదృష్టం,ఒకప్పటి రాధాకృష్ణన్ వీడ్కోలు గుర్తొస్తుందని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం కిష్టపూర్, రాంపూర్,చింతగూడ,కామన్ పల్లి,పిఆర్టీయూ మండల శాఖ తరుపున కట్ట రాజమౌళి,సత్యనారాయణ, రాజారావు మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ ని ఘనంగా సన్మానించారు. మురళీధర్ మాట్లాడుతూ ఈ సన్మానం నాపూర్వ జన్మ సుకృతం,నేనెప్పటికీ మరిచిపోలేని సంఘటన అని నాకు సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని,పాఠశాల సిబ్బందిని జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఎంఆర్పి బృందం,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కి వినతిపత్రం అందించిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు!!

జన్నారం,అక్టోబర్ 17,(నిజం చెపుతాం న్యూస్)ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 7వ తేదీన సుప్రీం కోర్టు జస్టిస్ బీఆర్.గవాయి మీద షూ విసిరిన కిషోర్ అనే దుండగున్ని వెంటనే అరెస్టు చేసి కఠినంగా



శిక్షించాలని డిమాండ్ చేస్తూ అతని వెనకాల ఉన్నటువంటి సపోర్ట్ దారులను కూడా కొత్త చట్టాలను తీసుకొచ్చి వాళ్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఇలాంటి దాడి ఇంకెప్పుడు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని లేని పక్షాన పెద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పి హెచ్చరిస్తూ ఈరోజు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ మాదిగ,ప్రధాన కార్యదర్శి జంగం రవి మాదిగ,మంద రాజేష్ మాదిగ,కొండుకూరి ప్రశాంత్ మాదిగ,ముల్కల్ల రమేష్ మాదిగ,రాజేందర్ మాదిగ,శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# 18న బీసీ బంద్ విజయవంతం చేయండి

**- బీసీ బంద్ కు వివిధ ప్రజా సంఘాలు మద్దతు**

**- బీసీ జేఏసీ భైంసా డివిషన్ కన్వీనర్ సుంకేట పోశెట్టి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 17 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని వ్యాపార సంఘాలు, విద్యా సంస్థలు, ప్రైవేట్ వ్యాపారస్తులందరికీ, హృదయా పూర్వకంగా నమస్కారములు రేపు అనగా 18న తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలరిజర్వేషన్ల పై జరుగుతున్న



అన్యాయాలకు,వ్యతిరేకంగా తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమం నిర్వహించడం, జరుగుతుంది కావున అన్ని బీసీకుల సంఘాలు, మరియు ఇతరత్ర వ్యాపార సంఘాలు పూర్తిగా మద్దతు ఇవ్వగలరని విజ్ఞప్తి ఈ బీసీ బంద్ కార్య క్రమంనకు అన్ని రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగినది కావున అన్ని వర్గాలు ఈ బీసీ బంద్ కు మద్దతు ఇవ్వగలరని మనవి.అని సుంకేట పోశెట్టి తెలంగాణ బీసీ జేఏసీ భైంసా డివిషన్ కన్వీనర్. తెలిపారు

# వైభవం గా దండారి ఉత్సవాలు

తలమడుగు అక్టోబర్ 17 ( నిజం చెపుతాం ప్రతినిధి): ఆదివాసీ గ్రామాల్లో భోగి పూజలతో ప్రారంభమైన దండారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివాసీలు భక్తి శ్రద్దలతో ఏత్మ సూర్ దేవతలను కొలుస్తూ సాగుతున్నారు ఆదివాసీ గూడేలలో ప్రస్తుతం ఎక్కడ చూసినా గుస్సాడి నృత్యాలు డప్పుల మోతలు వినిపిస్తున్నాయి ఎంతో భక్తి శ్రద్దలతో ఆదివాసీలు నిర్వహించే దండారి ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది దీపావళి పండుగకు నాలుగైదు రోజుల ముందు ముఖ్యంగ దండారి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలు ప్రారంభించడం ఆదివాసీల అనవాయితీ పండుగ అనంతరం నిర్వహించే కోలబోడి పండుగతో ముగుస్తాయి తలమడుగు మండల కేంద్రం తో పాటు చుట్టూ పక్కల గల పునాగూడ ఝరి చర్లపల్లి నడింపల్లి తదితర ఆదివాసీ గ్రామలలో దండారి వేడుకలు కొనసాగుతున్నాయి దింతో ఆదివాసీ గ్రామాల్లో ఎక్కడ చుసిన పండుగ వాతావరణం నెలకొని ఉంది పూజలు చేయడంతో పాటు కోలాటం, గుస్సాడీ నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడుపుతున్నారు ఇతర గ్రామాల దండరిలను తమ గ్రామాలకు



అతిథులుగా ఆహ్వానించి మర్యాదలు చేస్తున్నారు అందులో భాగంగానే శుక్రవారం ఝరి పునాగూడ గ్రామానికి బోథ్ పట్నాపూర్ గుస్సాడి బృందం అతిథులు గా విచ్చేశారు దండారి ఉత్సవాలను కోలబోడి వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో నిర్వహించుకుంటామని గ్రామ పెద్దలు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ పటేల్ కుంరా గంగాధర్ మహాజన్ సిడం లక్ష్మణ్ కుంర జ్ఞానేశ్వర్ కోవా భీంరావ్ మాధవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గాజుల సవ్వడి పండుగ

లోకేశ్వరం, అక్టోబర్ 17 (నిజం చెపుతాం ) లోకేశ్వర మండలంలోని నగర్ గ్రామానికి చెందిన మహిళలు శుక్రవారం గాజుల సవ్వడి పండుగను కనుల పండువగా నిర్వహించుకున్నారు. మహిళలందరు గ్రామ పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని అనంతరం దేవి సన్నిధిలో ముందుగా గోరింటాకును ఒకరినొకరు పెట్టుకొన్నారు. అందరు పసుపు, కుంకుమ, పూలు ధరించి సాంప్రదయ



బద్దంగా ఒకరినొకరు వారి స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ వదిన మరదలు, అక్క చెల్లెల్లు గాజులు వేసుకొన్నారు. అనంతరం వంటలు వండుకొని భోజనాలు చేశారు. తదనంతరం కాలక్షేపానికి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని డీజే పాటలతో బతుకమ్మ పాటలతో గాజుల సవ్వడిని ఘనంగా జరుపుకున్నారు.